ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 10-06- 2026 | సంపుటి: 17, సంచిక: 67, | నిజామాబాద్, | పేజీలు : 12, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా

# చారిత్రాత్మక అడుగు



### మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు

### 553 టీజీఎస్ఆర్టీసీ బస్సుల అందచేత

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 9 (ప్రజాకలం) : మహిళలు సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలు, సంపద సృష్టికర్తలు, ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసిన 553 టీజీఎస్ఆర్టీసీ బస్సులను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరైన మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి, మహిళలు సమాజంలో సగం, ఆకాశంలో సగం అని పేర్కొంటూ అభివృద్ధి ఫలితాలలో కూడా వారికి సమాన భాగస్వామ్యం ఉండాలని అన్నారు.
మహిళలను రుణగ్రహీతల స్థాయి నుంచి ఆస్తుల యజమానుల స్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 553 మండల మహిళా సమాఖ్యలు రూ. 199.08 కోట్ల పెట్టుబడితో 553 బస్సులను కొనుగోలు చేసి టీజీఎస్ఆర్టీసీకి లీజుకు ఇచ్చాయని వెల్లడించారు. ప్రతి బస్సుకు నెలకు రూ. 69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా మహిళా సమాఖ్యలకు నెలకు సుమారు రూ. 3.84 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. ఇప్పటివరకు రూ. 20.34 కోట్లకు పైగా అద్దె ఆదాయం మహిళా సమాఖ్యలకు అందినట్లు చెప్పారు. ఈ బస్సులు కేవలం రవాణా వాహనాలు కావని, తెలంగాణ మహిళల ఆర్థిక స్వావలంబనకు, ఆత్మవిశ్వాసానికి, యాజమాన్య హక్కులకు ప్రతీకలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## రైతులకు అందుబాటులో

# బ్యాంకింగ్ సేవలు

### పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- దేశంలోనే 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం
- ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలి
- చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి

పాలేరు జూన్ 09( ప్రజా కలం న్యూస్)
పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు

తరువాయి 2వ పేజీలో...

# కువైట్‌కు మోదీ భరోసా

### పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని తీవ్ర ఆందోళన

- కువైట్ అమీర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ
- ఇరాన్ దాడులను ఖండించిన భారత్
- భారతీయుల భద్రత, సంక్షేమంపై ఆరా
- శాంతి పునరుద్ధరణకు దౌత్య పరిష్కారాలపై పిలుపు



దిల్లీ, జూన్ 9 :
పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ పాలకుడు (అమీర్) షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబీర్ అల్ సబాతో టెలిఫోన్‌లో మాట్లాడారు. కువైట్‌పై ఇటీవల జరిగిన దాడుల నేపథ్యంలో అక్కడి పరిస్థితులను తెలుసుకున్న ప్రధాని, భారతీయుల భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కువైట్‌పై

తరువాయి 2వ పేజీలో...




# వానల మోత

### తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షాలకు వాతావరణశాఖ హెచ్చరిక

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన అధికారులు
- గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుల సూచన
- హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం
- చెట్లు నేలకొరిగి ట్రాఫిక్, విద్యుత్ సరఫరాపై ప్రభావం

హైదరాబాద్, జూన్ 9 (ప్రజాకలం) :
తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రభావం క్రమంగా పెరుగుతుండటంతో రానున్న రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం, బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మరింత చురుకుగా మారనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షాలు ప్రారంభమవడంతో ఎండల తీవ్రతకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపుల కారణంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. వాతావరణశాఖ అంచనాల ప్రకారం మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో

తరువాయి 2వ పేజీలో...



### రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ ఇంట్లో

# ఏసీబీ సోదాలు

### 11 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు..

భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు గుర్తింపు

హైదరాబాద్, జూన్ 9 (ప్రజాకలం) :
హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో నివాసం ఉంటున్న రోడ్లు-భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) చీఫ్ ఇంజనీర్ (ఇంజనీర్ ఇన్ చీఫ్) జే. బాలు నివాసంతో పాటు ఆయనకు చెందిన ఇతర ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం

తరువాయి 2వ పేజీలో...


## కలం కౌంటర్




అర్హులైన ప్రతి పేదవాడికీ
ఇందిరమ్మ 2
ఇల్లు అందిస్తాం

## రికార్డు స్థాయిలో

# ధాన్యం కొనుగోలు



### తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్ను

### రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1

### కేంద్రం లక్ష్యాలను తగ్గించినా రైతు ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు : మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 9 (ప్రజాకలం) :
తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరుగుతుండగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి కేటాయించే ధాన్యం సేకరణ లక్ష్యాలను క్రమంగా తగ్గిస్తూ రైతులకు అన్యాయం చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సహచర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, లోక్‌సభ సభ్యులు రఘువీరారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా సాగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగా రైతుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బీజే పీ నాయకులు కొనుగోలు కేంద్రాల యాత్రల పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, తాను పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ఆహార శాఖను, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అధికారులను కోరినట్లు మంత్రి తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# బాసరలో విషాదం..!

### పుణ్య స్నానానికి వెళ్లి అనంత లోకానికి..

### గోదావరి నదిలో ముగ్గురు అన్నదమ్ముల గల్లంతు

### సంఘటన స్థలానికి చేరుకున్న భైంసా ఏఎస్పి సాయికిరణ్

### మూడు శవాలు చూసి కన్నీటి సంద్రమైన గోదావరి ప్రాంతం

నిర్మల్, జూన్ 9
(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రానికి ఓ కుటుంబం దర్శనానికి బయలుదేరక మంగళవారం నిర్మల్ జిల్లా బాసర గోదావరిలో ముగ్గురు అన్నదమ్ములు నీట మునిగి గల్లంత కాదా విషాద ఛాయలు నెలకొన్నాయి, పుణ్య స్నానాలకు పవిత్ర గోదావరి నది ట్రిబుల్ ఐటీ పంప్ హౌస్ సమీపాన స్నానమాచరించడానికి





తరువాయి 2వ పేజీలో...

## మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా

# చారిత్రాత్మక అడుగు

మొదటి పేజీ తరువాయి...

సంక్షేమం నుంచి సంపద సృష్టి వైపు మహిళలను తీసుకువెళ్లే ఆర్థిక విప్లవానికి ఇవి చిహ్నాలుగా నిలుస్తాయని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలులో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు 308 కోట్లకు పైగా మహిళా ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళలు సుమారు రూ.10,696 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని వెల్లడించారు.

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలను రవాణా, వ్యవసాయం, మార్కెటింగ్, ఆహార ప్రాసెసింగ్, సేవారంగం, వాణిజ్యం, పునరుత్పాదక ఇంధన రంగాలలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు.

మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లాకు చెందిన ఒక మహిళ స్వయం సహాయక సంఘం ద్వారా ఎదిగి పెట్రోల్ బంక్ యజమానిగా నిలిచిన ఉదాహరణను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి వేలాది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో కార్పొరేట్ కార్యాలయాలకు సమానమైన సౌకర్యాలతో మహిళా శక్తి భవనాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక మార్కెటింగ్ మరియు వాణిజ్య మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేర్చే లక్ష్యంతో 106 వాణిజ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వ్యవస్థలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో మహిళా సంఘాలు మరింత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మహిళల పేరునే గృహాలు, ఇతర ఆస్తుల నమోదు జరుగుతున్నదని పేర్కొంటూ మహిళల ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, కుటుంబ స్థిరత్వానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోనే అత్యంత విస్తృత మహిళా సాధికారత కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్లకు పైగా రుణాలు సమకూర్చడంతో పాటు దాదాపు రూ.2 వేల కోట్ల వడ్డీ రాయితీని ప్రభుత్వం భరించిందని తెలిపారు. మహిళలను సౌరశక్తి ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, పారిశ్రామిక రంగాలలోకి తీసుకువెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల మందికి పైగా మహిళలను అక్షరాస్యత కార్యక్రమాలలో భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. గ్రామీణ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమాన్ని ఆస్తి యాజమాన్యంతో అనుసంధానించిన వినూత్న కార్యక్రమం ఇదని పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా తీర్చిదిద్దిన చారిత్రాత్మక కార్యక్రమంగా ఈ బస్సుల పంపిణీ నిలుస్తుందని అన్నారు. మహిళా సమాఖ్యలు మరియు టీజీఎస్ఆర్టీసీ మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం మహిళల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి లేకుండా సమాజాభివృద్ధి సాధ్యం కాదన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, వ్యాపారాభివృద్ధి, ఆస్తి యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తి యాజమాన్యం, ఆర్థిక సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితత్వం, సామాజిక గౌరవం అనే ఐదు ప్రధాన స్తంభాలపై తెలంగాణ మహిళా శక్తి ఉద్యమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు నవీన్ యాదవ్, శ్రీ గణేష్, మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కలువ సుజాత గుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు దాన కిషోర్, వికాస్ రాజ్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం. హరీష్ ముకుంద్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, మహిళా సమాఖ్యల ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కువైట్‌కు మోదీ భరోసా

మొదటి పేజీ తరువాయి...

జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న అస్థిర పరిస్థితులు ప్రపంచ శాంతి, భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు అన్ని దేశాలు సంయమనంతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే దౌత్య మార్గాలే ఉత్తమమని మోదీ పేర్కొన్నారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణ కోసం అన్ని పక్షాలు చర్చలు జరిపి సామరస్యపూర్వక పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. కువైట్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై ఎలాంటి దాడులైనా అంగీకారయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. కువైట్ భద్రతకు మద్దతుగా భారత్ నిలుస్తుందని, ఆ దేశ ప్రజలతో పాటు అక్కడ నివసిస్తున్న భారతీయుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇస్తోందని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కువైట్, బహ్రెయిన్‌లలోని పలు కీలక ప్రాంతాలపై ఇరాన్ డ్రోన్ దాడులు నిర్వహించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో ఒక భారతీయుడు ప్రాణాలు కోల్పోగా, పలువురు ప్రయాణికులు మరియు విమానాశ్రయ సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటన భారత్‌లో ఆందోళనకు దారితీసింది. అంతకుముందు మార్చి నెలలో కువైట్‌లోని విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారంపై జరిగిన మరో డ్రోన్ దాడిలో కూడా ఒక భారతీయుడు మరణించాడు.

ఈ పరిణామాల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అవసరమైతే తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు భారత రాయబార కార్యాలయాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వం, భారతీయుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య కువైట్ పాలకుడితో ప్రధాని మోదీ జరిపిన ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం కోసం భారత్ తన వంతు దౌత్య ప్రయత్నాలను కొనసాగిస్తుందనే సంకేతాన్ని ఈ భేటీ ప్రపంచానికి ఇచ్చిందని విదేశాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

మొదటి పేజీ తరువాయి...

తెల్లవారుజాము నుంచి విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు కొంతకాలంగా జే. బాలు కార్యకలాపాలపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సేకరించిన ప్రాథమిక సమాచార ఆధారంగా మాదాపూర్‌లోని ఆయన నివాసంతో పాటు హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న మొత్తం 11 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. సోదాల సందర్భంగా భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి ఆభరణాలు, బ్యాంకు పత్రాలు, స్థిరాస్తులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు లభించినట్లు ప్రాథమిక సమాచారం. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ, నగదు పరిమాణం, ఇతర వివరాలను అధికారులు లెక్కిస్తున్నట్లు తెలిసింది. అధికారిక విధుల్లో భాగంగా కాంట్రాక్టర్లు, ఇతర వ్యక్తుల నుంచి అక్రమంగా లంచాలు స్వీకరించి అక్రమ ఆస్తులు కూడబెట్టారనే అనుమానాలపై ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సోదాలు ఇంకా కొనసాగుతున్నందున పూర్తి వివరాలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ తదితర అంశాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, ఏసీబీ దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. రైతుల అవసరాలను పక్కనబెట్టి కేవలం పరిమిత లక్ష్యాలను విధించడం వల్ల రాష్ట్రంపై అదనపు భారం పడిందని అన్నారు.

అయితే కేంద్రం నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుని కేంద్రం నిర్దేశించిన లక్ష్యాలకు మించి భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు.

రబీ 2025-26 సీజన్‌లో తెలంగాణలో 65.91 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఇప్పటివరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కొనుగోళ్ల విలువ రూ.17,917 కోట్లకు చేరుకుందని, రైతులకు నేరుగా కనీస మద్దతు ధర చెల్లించామని తెలిపారు.

**దేశ రబీ ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణదే 61 శాతం...** దేశవ్యాప్తంగా జరుగుతున్న రబీ ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ ఒక్కటే 61 శాతం వాటా కలిగి ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ 25.03 లక్షల టన్నులు కొనుగోలు చేస్తే తెలంగాణ 75 లక్షల టన్నులు కొనుగోలు చేసి దాదాపు మూడు రెట్లు అధికంగా సేకరించిందన్నారు. రబీ ధాన్యం కొనుగోళ్లలో దేశంలో నంబర్-1 రాష్ట్రంగా తెలంగాణ నిలవడం రైతుల కృషి, ప్రభుత్వ సమర్థ ప్రణాళికల ఫలితమని పేర్కొన్నారు.

ఖరీఫ్, రబీ సీజన్లను కలిపి 2025-26 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్ర చరిత్రలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనూ అత్యున్నత రికార్డు నమోదు చేసిందన్నారు. మొత్తం 295 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య ఉత్పత్తిలో 147 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించామని చెప్పారు. 25.20 లక్షల రైతు లావాదేవీలు విజయవంతంగా పూర్తయ్యాయని వివరించారు.

# రైతులకు అందుబాటులో బ్యాంకింగ్ సేవలు

మొదటి పేజీ తరువాయి...

మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు.

నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు.

కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్ణయాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.

పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు.

ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.

డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సమయం వచ్చినప్పుడు ఆశీర్వదించాలని కోరారు.

ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, వర్షపాతం తగ్గే అవకాశాలపై వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం పరిస్థితులను బట్టి ఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరించాలని కోరారు.

# వానల మోత

మొదటి పేజీ తరువాయి...

ఈదురుగాలులు వీచే అవకాశముందని అధికారులు వెల్లడించారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం పరిస్థితులు మరింత ప్రభావవంతంగా ఉండే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది. ముఖ్యంగా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. రైతులు, ప్రయాణికులు, తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం వరకు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ నగరవాసులకు సాయంత్రం కురిసిన వర్షం కొంత ఉపశమనం కలిగించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.


బలమైన ఈదురుగాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డుపై భారీ వృక్షం కూలిపోవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదర్‌గూడలో కూడా మరో భారీ చెట్టు నేలకొరగడంతో ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయింది. అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు.

# అర్హులైన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

**రూ.66 లక్షల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి**



పెద్దపల్లి,జూన్09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.66,07,656 విలువైన సంక్షేమ చెక్కులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయరమణ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అర్హులకు ఇళ్లు కేటాయించకుండా పేదలను తీవ్రంగా వంచించిందని ధ్వజమెత్తారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని పేర్కొన్నారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించామని, జూన్ చివరి నాటికి రెండో విడత కింద అదనంగా మరో 2వేల ఇళ్లను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన, పూర్తి పారదర్శకంగా అర్హులైన ప్రతి పేదవానిని గుర్తించి ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మృగశిర కార్తె ప్రారంభమైనందున రైతులు వ్యవసాయ పనుల్లో ఆలస్యం చేయకుండా నార్లు పోసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కేవలం 105 రోజుల్లోనే చేతికొచ్చే స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని, ఆలస్యమైతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందనే విషయాన్ని గమనించాలన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా పత్తి, మొక్కజొన్న, కందులు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఆయా పంటలకు పూర్తి స్థాయిలో మద్దతు ధర కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ధాన్యాల కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా రైతులకు న్యాయం చేయాలనే పట్టుదలతో కొనుగోళ్లను విజయవంతంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య దర్శన్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రన్ రెడ్డి, మోట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాసరలో విషాదం..!

మొదటి పేజీ తరువాయి...

కుటుంబ సభ్యులతో వెళ్ళగా నదిలో నీరు తగ్గిపోవడంతో నీటిని పసికట్టలేక హైదరాబాద్ మహానగరంలోని కాచిగూడ చెప్పల్ బజారుకు చెందిన నాగభూషణం కు చెందిన ముగ్గురు కుమారులు, చంద్రశేఖర్ (38) రామచందర్ (36) మల్లేష్ (31) గోదావరి నదిలో స్నానానికి వెళ్లగా నదిలో లోతైన ప్రాంతంలో వెళ్లినప్పుడు ఒకరు పూర్తిగా వారిని కాపాడబోయి ఒకరినొకరు ఇద్దరు అన్నదమ్ములు గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో అక్కడున్న కుటుంబ సభ్యులు కేకలు వేస్తూ రోధనాలు వినిపించగా స్థానికులు వెళ్లి స్థానిక పోలీసులకు సమాచారం అందించగా, బాసర సీఐ దీపక్ పోలీసు బృందంతో వెళ్లి సంఘటన స్థలంలో వివరాలు సేకరించి, గల్లంతయిన శవాలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో పాటు గజతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు కొనసాగించగా సాయంత్రం శవాలు దొరకడంతో నది ఒడ్డున బయటకు తీసి, అనంతరం పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో గత సంవత్సరం కూడా అదే ప్రాంతంలో ఒకేసారి ఐదుగురు నీట మునిగి చనిపోవడంతో స్థానికులతో పాటు సేవలను చూసిన భక్తులు పలువురు కంటతడి పెడుతూ ప్రతి ఒకరు కన్నీరు మున్నీరు అయినారు. అదేవిధంగా కుటుంబీకులు బంధువులు రోధనాలు మిన్నంటాయి, ఈ నేపథ్యంలో రామచంద్రాన్ని వ్యక్తికి ఒక కుమారుడు కుమార్తె ఉండగా మొత్తం ఎనిమిది మంది కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనం కోసం రాగ తిరిగి అనంత లోకానికి వెళ్లడంతో అమ్మ మాపై ఎందుకు ఇంత కోపం వచ్చింది ముగ్గురు కుమారులను కోల్పోవడం ఎంత దౌర్భాగ్యం అంటూ తండ్రి రోధనాలు అందరిని కలకాలం రేపాయి, ఈ సందర్భంగా బాసర గోదావరి నదిలో నీట మునిగి ముగ్గురు అన్నదమ్ములు గల్లంతు అయిన విషయం తెలుసుకున్న భైంసా ఏఎస్పి సాయికిరణ్ సంఘటన స్థలానికి చేరుకొని దొరికిన శవాలను పంచనామ నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. అదేవిధంగా చనిపోయిన మృతుల వారి తండ్రి నాగభూషణం పలు వివరాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేవలు గల్లంతు కావడంతో స్థానిక తహసిల్దార్ పవన్ చంద్ర తో పాటు రెవెన్యూ పోలీసు ఆలయ సిబ్బంది అక్కడుండి శవాలు దొరికే వరకు గాలింపు చర్యలు కొనసాగించి బంధువులకు ఓదార్చారు. ఒకే రోజు ఒకే నిమిషంలో ముగ్గురు అన్నదమ్ములు నీట మునిగి గల్లంతు కావడంతో తిరిగి శవమై నది ఒడ్డున తేలడంతో బంధువులతో పాటు పలువురు ప్రాంతీయవాసులు కన్నీరు మున్నీరు అయినారు ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా గోదావరి నది తీరాన గట్టి బందుబస్తు సీసీ కెమెరాలతో గస్తీ పోలీసుల నిఘా నీడ పెట్టాలని పలువురు తమ తమ ఆవేదన వెలిబుచ్చారు.

## దేశానికే ఆదర్శం కళ్యాణ లక్ష్మి పథకం..

### - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ జూన్ 09 ( ప్రజా కలం ప్రతినిధి) కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు రూ.89,10,324 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేశారని, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలువల శ్రీకాంత్, ఎంపీఓ రాజేశ్వర్ రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, నేరెళ్ళ మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి సాయం

### - టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 9 (ప్రజాకలం) ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను మంగళవారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పంపిణీ చేశారు. వివిధ చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు పలువురు దరఖాస్తులు చేసుకోగా, మంజూరైన సుమారు 9,25,000 రూపాయల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్, పొన్నం భూమనందం గౌడ్,రెబ్బస్ మల్లేశ్, మొగిలి రాజేందర్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## గుర్తుతెలియని విష పదార్థాన్ని సేవించి ఆత్మహత్య చేసుకున్న దుబ్బయ్య

### - మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ
### - క్రైమ్ నెంబర్ 64/2026, యు/ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు

బుగ్గారం, జూన్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం గ్రామానికి చెందిన మానాల పెద్ద దుబ్బయ్య వయస్సు (60) సంవత్సరాలు తేదీ 08.06.2026 సోమవారం రోజున మధ్యాహ్నం తన ఇంటి నుండి జగిత్యాలకు వెళ్తున్నట్లు చెప్పి బయలుదేరాడు సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడం తో కుటుంబ సభ్యులు గ్రామం లో రాత్రి వరకు వెతికినా ఆచూకీ లభించలేదు మంగళవారం రోజున ఉదయం మృతుడి సోదరుడు మానాల చిన్న దుబ్బయ్య, పెద్ద దుబ్బయ్య తమ కౌలు వ్యవసాయ భూమి లో మృతదేహంగా పడి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి కుమారుడు మానాల లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుటుంబం అప్పుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని ఆ మనస్తాపం తో పెద్ద దుబ్బయ్య గుర్తుతెలియని విష పదార్థాన్ని సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మరణంలో ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదు లో తెలిపారు. ఈ మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 64/2026, యు/ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బుగ్గారం ఎస్ఐ జి సతీష్ తెలిపారు.




## వాహనదారుల భద్రతకే ప్రాధాన్యం

### - ఇసుక ట్రాక్టర్లపై ట్రాఫిక్ పోలీసుల నిఘా

సుల్తానాబాద్,జూన్09;(ప్రజాకలం జిల్లాప్రతినిధి)పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ ట్రాఫిక్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ వాహన తనిఖీలు చేపట్టి,ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లు మరియు యజమానులకు నిబంధనలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఇసుక రవాణా చేసే సమయంలో పైన టార్పాలిన్ కవర్లు కప్పకుండా నిర్లక్ష్యంగా వెళ్లడం వల్ల,ఎగిరిపడే ఇసుక రేణువులు వెనుక వచ్చే వాహన చోదకుల కళ్లలో పడి తీవ్ర రహదారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,కావున ఇకపై ఖచ్చితంగా జాగ్రత్తలు వహిస్తూ టార్పాలిన్ కవర్లు కప్పుకొని మాత్రమే వాహనాలను నడపాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా ఇసుకను తరలిస్తున్న పలు వాహనదారులపై నాన్-కాంటాక్ట్ పద్ధతిలో ఫోటోలు తీసి,చట్టపరమైన జరిమానాల విధింపు కొరకు వాటిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు నివేదించినట్లు కానిస్టేబుల్ అనిల్ తెలిపారు.




## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా కూరగాయల మార్కెట్

### - నిలిచిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి
### - పనులు పూర్తి చేసి మార్కెట్ ను ప్రారంభించాలి
### - మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా - అట్టుడికిన మెటపల్లి మున్సిపల్ ఆఫీసు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 9 (ప్రజా కలం) పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగాక నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మెట్ పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికె ల నవీన్ మాట్లాడుతూ సమీకృత మార్కెటు అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో రైతులు వ్యాపారస్తులు, కూరగాయల విక్రేతలు రహదారి వెంట విక్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై కూరగాయల విక్రయించడం వల్ల ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలకు ప్రజలు బలి అవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. సమీకృతం మార్కెట్ ప్రారంభించి సంవత్సరాలు గడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శించారు. మార్కెట్ ను ప్రారంభించకపోవడానికి వెనకాల ఉన్న మతలబులు ఏమిటని నిలదీశారు. ప్రస్తుతం మెట్పల్లి సమీకృతం కూరగాయల మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. రోడ్డు మీదనే విక్రయాలు జరుగుతున్నా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు కళ్ళు మూసుకున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే సమీకృత మార్కెట్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకొని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ ధర్మపురి సరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, బిజెపి కౌన్సిలర్ కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్, బోడ్ల వసుధ నాగేశ్, బిజెపి నాయకులు కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీశ్, పాస్ కంటి శ్రీనివాస్, మిట్టపల్లి కృష్ణమూర్తి, కొయ్యల లక్ష్మణ్, సుంకే అశోక్, నూనె క్రాంతి, మరి నరసయ్య, బొడ్ల అనిల్, గుండవేని శేఖర్, సత్యనారాయణ, హనుమాన్లు భాస్కర్, భోగ దత్తు, జగన్, గుండు మోహన్, కాదాసు శ్రీనివాస్, ప్రభాకర్ దండిక నరసయ్య, రఘుపతి, సదానందం, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడమే వార్డు సభల ఉద్దేశ్యం

### - అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకోవాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 9 (ప్రజా కలం) ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే వార్డు సభల ముఖ్య ఉద్దేశ్యమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే వార్డు పరిధిలోని మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవం



పెద్దపల్లి,జూన్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ 80వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించి,జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు సతీష్ సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 9-1947న ప్రభుత్వ గుర్తింపు పొంది,సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత వ్యవస్థాపక సభ్య సంఘంగా ఉన్న ఎస్టీయూ,గత 79 వసంతాలుగా అప్రెంటిస్ రద్దు వంటి అనేక చారిత్రక పోరాటాల ద్వారా ఉపాధ్యాయుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని కొనియాడారు. నేడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేస్తూ 317 జీవో కారణంగా స్థానికత కోల్పోయిన వారికి ఉమ్మడి జిల్లా పరిధిలో భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలలో తిరిగి అవకాశం కల్పించేలా జీవోను వెంటనే సవరించాలని,మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కాలయాపన చేయకుండా తక్షణమే పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి మాధవ చారి,రాష్ట్ర నాయకులు మందల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా బాధ్యులు కట్కొజ్వల శ్రవణ్ కుమార్,ఆడెపు సంతోష్ కుమార్,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పుప్పాల సత్యనారాయణ, కేతిపెల్లి ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి.. భవిష్యత్తుకు గ్యారంటీ : ఎంఈఓ సిరిమల్ల మహేష్

కాల్వశ్రీరాంపూర్,జూన్09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులే అత్యంత ప్రతిభావంతులని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హై స్కూల్ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని,ఉషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు, అలాగే ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,అనుభవం, అంకిత భావం,అత్యధిక విద్యార్హతలు కలిగిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల చేత ఇక్కడ విద్యా బోధన చేయిస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న మోజును విడనాడి, తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ బడుల్లో సకల సౌకర్యాలను కల్పించడంతోపాటు నిత్యం తాము పాఠశాలలను పర్యవేక్షిస్తూ, పిల్లల్లో విద్యా ప్రమాణాలను పెంచుటకు అహర్నిశలు పనిచేస్తున్నామని వివరించారు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి సంపాదించిన వేలాది రూపాయలను ప్రైవేట్ ఫీజుల రూపంలో వృధా చేసుకోకుండా,వాటిని పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారని,అందుకు ఎస్ఎస్సి ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకే భవిష్యత్తులో అనేక విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని,అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఇతర ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు చందర్,ఉయ్యాల వీరయ్య,కుంట కుమారస్వామి,చంద్రకళ,రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదం తో నష్టపోయిన రైతుల పంటల పరిశీలన



మల్లాపూర్ జూన్ 09 ( ప్రజా కలం ప్రతినిధి)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల ఏడీఏ దండ రమేష్ మల్లాపూర్ మండలంలోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో పర్యటించి, ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైన రైతు బద్దం రవీందర్‌కు చెందిన ఆయిల్ పామ్ గడసంద రాజు, నేదురి రాములు రైతులకు చెందిన వరి పంటలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంట నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి, రైతులకు అందించాల్సిన సహాయ చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి, ఉపసర్పంచ్ బద్దం హరీష్ తదితరులు పాల్గొన్నారు.


## దుబాయ్ లో ఘోర రోడ్డు ప్రమాదం

### - జిల్లాకు చెందిన ముగ్గురి మృత్యువాత

జగిత్యాల ప్రతినిధి జూన్ 9 (ప్రజాకలం)

దుబాయ్ లోని ఓ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం (51), మల్యాల మండలర్ తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన గొల్లపలి తిరుపతి గౌడ్ (42), మెట్ పల్లి మండల కేంద్రంలోని గాజులపేటకు చెందిన అబ్దుల్ రఫీఖ్ (37)లు ఈ ప్రమాదంలో మరణించారు. ఇందుకుసంబంధించిన సమాచారం కుటుంబ సభ్యులకు అందినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులు మృతి చెందారన్న వార్త తెలుసుకున్న కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. అయితే మృతదేహాలను భారత్ కు పంపించడానికి దుబాయిలోని భారతీయ కాన్సులేటు అధికారులు మృతుల కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





## కళాకారులను సన్మానించిన సామాజిక కార్యకర్త..

మల్లాపూర్ జూన్ 09 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మెట్‌పల్లి చిందు యక్షగాన కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ జానపద ఆట ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి కళాకారులను శాలువాలతో సన్మానించారు. అంతరించిపోతున్న జానపద కళలను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, కళాకారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు వెయ్యి మంది ఈ జానపద ప్రదర్శనను వీక్షించారు.

## మహిళ సాధికారత కు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం..




మల్లాపూర్ జూన్ 09 (ప్రజా కలం ప్రతినిధి)మల్లాపూర్ మండలానికి చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన ప్రత్యేక సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను తరలిస్తున్న బస్సులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు 553 బస్సులను అందజేసి, వారిని యాజమాన్య భాగస్వాములుగా చేయడం మహిళా సాధికారతకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నరసింహారావుకు మల్లాపూర్ మండలం తరపున, జగిత్యాల జిల్లా కిసాన్ కాంగ్రెస్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ మృతిపై విచారణ జరిపించాలి : డాక్టర్ రఘు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 9 (ప్రజా కలం) రాహుల్ మృతిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డాక్టర్ రఘు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అయిలాపూర్ గ్రామానికి చెందిన రాహుల్ మృతదేహం లభించడం బాధాకరం అని అన్నారు. ఒక యువకుడు ప్రాణాలు కోల్పోవడం వెనుక ఉన్న నిజాలు వెలుగులోకి రావాలన్నారు. ఇది ఆత్మహత్యా.. లేక మరేదైనా కారణమా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. ఈ కేసుపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరగాలని, పోస్ట్‌మార్టం నివేదికలు, ఫోరెన్సిక్ ఆధారాలు, దర్యాప్తు వివరాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. ఏ కోణాన్ని కూడా విస్మరించకుండా నిజానిజాలు బయటపెట్టాలని, రాహుల్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామన్నారు. తప్పు ఎవరిదైనా చట్టం ముందు నిలబెట్టాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేస్తున్నాం.



ప్రజా కలం
బుధవారం, జూన్ 10, 2026

# డిజిటల్ తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్..

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహరణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి.ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది.ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు.రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం.ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఏటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఏటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఏటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఏటీఎంల నుంచి సుమారు 32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది 28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది.యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఏటీఎలల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

# విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

## - ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్



పెద్దపల్లి,జూన్ 09 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడీని తక్షణమే అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు,మరుగుదొడ్లు, తరగతి గదులు,ఫర్నిచర్,ప్రహరీ గోడలు మరియు డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి ప్రాథమిక మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు ఈ సదుపాయాలను తక్షణమే సమకూర్చాలని కోరారు.జిల్లాలోని కొన్ని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా భారీ ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు.ఫీజుల వివరాలను పారదర్శకంగా వెల్లడించకుండా, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలను తమ వద్ద నుంచే లేదా నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న పాఠశాలలపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా,విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి,వాటిపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే రద్దు చేయాలని స్పష్టం చేశారు.విద్యా రంగంలో నెలకొన్న ఈ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే,రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారం సందీప్,జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,సంఘం నాయకులు అజయ్,విగ్నేష్,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సులకు విదేశీ ఉద్యోగ అవకాశం

## - జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్




పెద్దపల్లి,జూన్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కతార్‌లోని ఒక ప్రతిష్టాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10న భారీ నియామక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.ఎమ్ నర్సింగ్ పూర్తి చేసి,కనీసం రెండేళ్ల నర్సింగ్ అనుభవం ఉన్న 21 నుంచి 45 ఏళ్ల లోపు అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు.ఎంపికైన వారు రోజుకు 12 గంటలు,వారానికి 6 రోజుల చొప్పున విధులు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు 5 వేల ఖతార్ రియాల్స్ -సుమారు రూ.1 లక్ష 14వేల ఆకర్షణీయమైన వేతనంతో పాటు ఉచిత వసతి,వైద్యం, రవాణా, వీసా,ఉచిత విమాన ప్రయాణ సౌకర్యాలను సంస్థే కల్పిస్తుం దని జిల్లా ఉపాధి అధికారి వివరించారు.అలాగే,2025 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో పేరు నమోదు చేసుకున్న నర్సులకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 9440052081, 9440051763, 9440052592, 9440049645 మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చని,తమ బయోడేటా లను tomcomglobal@gmail.com ఈమెయిల్ ఐడీకి పంపాలని కోరారు.విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే జిల్లాలోని అర్హులైన నర్సులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాజీ మంత్రి వాఖ్యలను తీవ్రంగా ఖండించిన మండల కాంగ్రెస్ నాయకులు

## – అవినీతి ఆరోపణలను ఖండిస్తూ ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు




ధర్మారం, జూన్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం లో మంగళవారం రోజున ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన నిరాధారమైన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండలం లో ఎవరు ఏం చేస్తు న్నారో ప్రజలు అన్ని గమనిస్తు న్నారని అన్నారు. సామాన్యులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక తరలిస్తే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాద్ధాంతం చేయడం తగదని హితావు పలికారు. స్థానిక అవసరాలకు ఇసుక తీసువెల్లే ట్రాక్టర్ యజ మానుల తో పాటు ఇసుక కావాల్సిన నిరుపేదలకు ఇబ్బంది కల్గించేవిధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు. ఇసుక విషయం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ పైన చేస్తున్న అవినీతి ఆరోపణలను కండిస్తూ ఆరోపణలు నిరూ పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంఘ రంజిత్, జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మండల నాయకులు ప్రతిప్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోద అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోగాల తిరుపతి, ఉపాధ్యక్షులు బుట్టి సాగర్ ధర్మారం మండల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందుబాబులకు వినూత్న శిక్ష

## - రెండు రోజుల పాటు రోడ్డుపై ట్రాఫిక్ డ్యూటీ

## - ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్



పెద్దపల్లి,జూన్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్లపై ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠిన శిక్షలు అమలవుతున్నాయి.పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో గొట్టే పవన్ కుమార్,గోసుకుల అశోక్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి,అతివేగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.ట్రాఫిక్ పోలీసులు వీరిని స్థానిక కోర్టులో హాజరుపర్చగా,కేసును విచారించిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్.మంజుల నిందితులకు రెండు రోజుల పాటు రోడ్డుపై ట్రాఫిక్ విధులు నిర్వహించాలని వినూత్న తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని,నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు.

# కోటిలింగాల రథోత్సవం రథం కొరకు ఎంపీ నిధుల నుండి మంజూరు చేయాలి

## - రథం నకు కావలసిన 20 లక్షల నిధులను వెంటనే మంజూరు చేయాలని పత్తిపాక వెంకటేష్ విజ్ఞప్తి



వెల్గటూర్, జూన్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామం లో కోటేశ్వర స్వామి రథోత్సవం రథం నకు కావలసిన నిధులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కోటిలింగాల రథోత్సవ రథం నకు కావాల్సిన సుమారు 20 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరి చేయగలరని విజ్ఞప్తి, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి శాసనసభ నియోజకవర్గం వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల దేవస్థానం చాలా పురాతనమైనది శాతవాహనుల కాలం లో రాజదానిగా వెలు గొందిన మహాశైవ క్షేత్రం ఇట్టి దేవస్థాన రాథోత్సవం కార్యక్రమానికి రథం లేక భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల సౌకర్యార్థము దేవాలయ అభివృద్ధి నిమిత్తం రథం నకు కావాల్సిన 20 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయించాలి, ధర్మపురి నియోజకవర్గం కూడ మీ పార్లమెంట్ పరిధిలోనిదే కనుక స్థానిక శాసనసభ్యులు మంత్రి కూడా దృష్టిలో ఉంచుకొని మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ప్రాంతం అభివృద్ధికి సహ కరించాలని. ముందు వచ్చేవి పుష్కరాల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని పురాతన కోటిలింగాల ఆలయ అభివృద్ధికి మీ వంతుగా సహకారం అందించాలని వెల్గటూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ విజ్ఞప్తి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అతి త్వరలో వ్రతం నాకు కావలసిన నిధులను ఎంపీ నిధుల నుండి విడుదల చేయాలని పత్తిపాక వెంకటేష్ కోరారు.

# తానూర్‌లో ప్రభుత్వ ఇనాం భూముల బహిరంగ వేలం పూర్తి



తానూర్, జూన్ 9(ప్రజా కలం): తానూర్ శివారులోని సర్వే నంబర్లు 32, 67, 191 లో గల ప్రభుత్వ ఇనాం (వఖ్ఫ్) భూములకు 2026-27 సంవత్సరానికి గాను తహసీల్దార్ మహేందర్ నాథ్ అధ్యక్షతన బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో 14 మంది రైతులు పాల్గొన్నారు. సర్వే నం. 32లోని 19.06 ఎకరాలను తురబ్ ఖాన్, సర్వే నం. 67లోని 92.17 ఎకరాలను మౌలా ఖాన్, సర్వే నం. 191లోని 54.12 ఎకరాలను అబ్దుల్ రహీమాన్ దక్కించుకున్నారు,ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ఉలికెందుకు?

## -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి,జూన్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పాలకులు ఉలిక్కిపడాల్సిన అవసరం లేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆచరణలో సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తప్పించుకుంటోందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత టి.హరీష్ రావు పెద్దపల్లి పర్యటన సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.గతంలో ఇరిగేషన్, వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలే సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలు నేడు వెయ్యి రోజులకు దగ్గరపడుతున్నా అమలుకు నోచుకోలేదని,మహిళలకు నెలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు,ఆసరా పెన్షన్ రూ.4వేలు, రైతు బీమా,రైతు భరోసా వంటి ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. మరోవైపు రూ.80,500 కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయ డం శతాబ్దపు పెద్ద జోక్ అని ఆయన ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ద్వారా అనేక జిల్లాలకు సాగునీరు అంది పంట దిగుబడులు భారీగా పెరిగాయని, 2014-15లో రాష్ట్రంలో కేవలం 68.17 లక్షల టన్నులుగా ఉన్న ధాన్యం ఉత్పత్తి, 2023-24 నాటికి సుమారు 260 లక్షల టన్నులకు పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.రైతు డిస్కం,సోలార్ పంపుసెట్ల పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని,గత ఐదున్నర నెలలుగా రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మరణించిన రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందడం లేదని ఆరోపించారు. దీనిపై ప్రశ్నిస్తే ఇందిరమ్మ బీమా గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా గ్రామ



గ్రామాన ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేసి గత ప్రభుత్వం రైతులకు మేలు చేస్తే,ప్రస్తుత సీజన్‌లో మిల్లర్లు ట్రక్ షీట్లు మార్చి తూకాల్లో రైతులకు అన్యాయం చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై గళమెత్తితే తొందరపాటు వ్యాఖ్యలతో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సరికాదని,ఇచ్చిన హామీలను నెరవేర్చడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని హితవు పలికారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, గర్రెపల్లి పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు,కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగాల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు,మున్సిపల్ కౌన్సిలర్ సుజాత రవీందర్,నాయకులు మార్కు లక్ష్మణ్, సలేంద్ర రాములు, ముత్యాల రాజయ్య, తీగల సదయ్య, కొయ్యడ సతీష్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్,స్వామి, కార్తీక్,ఖదీర్ ఖాన్,కొండల్ రాజా,దేవానంద్ శ్రీనివాస్,బాలసాని శ్రీనివాస్,అల్లం సదయ్య, శ్రీనివాస్ రెడ్డి,ముఖిమ్, వహీద్,బాలసాని నరేష్,అజార్,ఆదిల్, అతిక్,శ్రావణ్,రాజేష్,జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలి

**- ఎరువులు, విత్తనాలపై అధిక ధరలు వసూలు చేయరాదు**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్, జూన్ 9(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.

సోమవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు విత్తనాల స్టాక్, క్రయ విక్రయాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ లలోని వివరాలను ఆన్లైన్ వివరాలతో సరిపోల్చారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులన్నీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో తేడాలు ఉండరాదన్నారు. పలు కంపెనీల విత్తనాల లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని అన్నారు. రైతుల నుంచి విత్తనాలు, ఎరువులకు నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, నకిలీవి అమ్మినా, అధిక ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకుముందు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందివ్వాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ సంతోష్, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు

# కార్పొరేట్ స్థాయి విద్య అందాలి

**విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్, జూన్ 9(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతోపాటు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున, వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, నాసిరకం లేదా గడువు ముగిసిన సరుకులు వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనాన్ని అందించడంలో మెస్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ భోజన ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను మెస్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టోర్ రూమ్‌లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్‌లు, తల టోపీలు ధరించాలని ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు వంటశాలల్లో మిగిలిన ఆహారం, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**- రహదారుల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన**





పెద్దపల్లి,జూన్ 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు అడ్డుకట్ట వేసేందుకు, పాదచారులు, వాహనదారుల రాకపోకలను సుగమం చేసేందుకు ట్రాఫిక్ పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ ప్రత్యేక ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన రహదారులు, అత్యంత రద్దీ కూడళ్లలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, రోడ్‌సైడ్ ఆక్రమణలను తొలగించారు. ఈ క్రమంలో పట్టణంలోని అయ్యప్ప దేవాలయం చౌరస్తా పాత కోర్టు చౌక్, అమర్ నగర్, శివాలయం చౌరస్తా, పైడా బజార్, జండా, పోలీస్ స్టేషన్ పరిసరాలు, వై జంక్షన్, కమాన్ ప్రాంతాలలో రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, వాణిజ్య సామాగ్రిని ట్రాఫిక్ పోలీసులు వెనక్కి జరిపించారు. రహదారులపై ఆక్రమణల కారణంగా నిత్యం ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ, సదరు వ్యాపారులందరికీ అక్కడికక్కడే ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ స్తంభించిపోవడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న విషయాన్ని పోలీసులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇకపై ఇలాంటి ఆక్రమణలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటంలో వ్యాపారస్థులు బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ బైక్ మొబైల్ సిబ్బంది సిరికొండ అనిల్ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేశారు.

# అడవుల రక్షణ భావి తరాలకు భద్రత

**- పర్యావరణ పరిరక్షణపై డోడర్న తండాలో అవగాహన సదస్సు**

నిర్మల్, జూన్ 09, (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): అడవులు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అటవీ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం కుబీర్ మండల పరిధిలోని డోడర్న తండా-1లో గ్రామ పంచాయతీ



కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్తులకు, అటవీ సంరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి. లక్ష్మణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎ. రాజేష్ మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలంటే అడవులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల వర్షపాతం తగ్గి, కరువు కాటకాలు ఏర్పడే ప్రమాదం ఉందనని హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా చెట్లను నరకడం, వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యానిమల్ ట్రాకర్ గోరఖ్‌నాథ్ మాట్లాడుతూ.. అడవుల్లో తిరిగే జంతువుల జాడలను గమనిస్తూ, వాటికి ఎటువంటి హాని కలగకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా అడవి మంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వన్యప్రాణులు గ్రామాల వైపు రాకుండా ఉండేలా సహజ వనరులను కాపాడుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చౌహాన్ బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందర మొక్కలు నాటాలని, తండాను పచ్చదనంతో నింపాలని గ్రామస్తులను కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవనాన్ని సాగించాలని పిలుపునిచ్చారు.

# వైన్స్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే జరిమానా తప్పదు

**- కుబీర్ పంచాయతీ కార్యదర్శి హెచ్చరిక**

నిర్మల్, జూన్ 09 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుబీర్ మండల కేంద్రంలోని వైన్స్





దుకాణాల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సహించేది లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని వైన్స్ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వైన్స్ చుట్టుపక్కల పేరుకుపోయిన ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను చూసి ఆయన యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వైన్స్ షాప్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి ఆదేశించారు. పారిశుద్ధ్య నియమాలను పాటించని పక్షంలో భారీ జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. దీంతో పాటు, వైన్స్ దుకాణానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా!

**- ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన**

**- బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం**

**- నిందితుడికి కఠిన శిక్ష తప్పదు**



ఖమ్మం జూన్ 09( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

**- బాధితులకు పూర్తి అండ..** విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

**టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రి - కలెక్టర్, డీఈవోలకు సూచిస్తానని వెల్లడి**



ఖమ్మం జూన్ 09( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా. సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెంట్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుక



ఖమ్మం, జూన్ 09( ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ మాదిగ హక్కుల దండోర టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, జన్మదిన వేడుకలు త్రీ టౌన్ లో వారి ఇంటి వద్ద ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి బహుజన కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కొరిపల్లి శ్రీనివాస్ కి స్వీట్లు తినిపించి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు టిఎమ్ఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు ఫోన్ ధోన్ వన్ రవి నాయక్ సిపిఐ పార్టీ నాయకులు ఖాదర్ మైనార్టీ నాయకులు తాజుద్దీన్ దుబాసి శ్రీను రైల్వే ఉద్యోగి కుక్కల శ్రీనివాసరావు బంక రవి కుమార్ గోపిరాజు భాస్కర్ రాజారత్నం కార్పెంటర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాణాల వీరబ్రహ్మాచారి విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ తాళ్లూరు నాగమణి

బహుజన యుద్ధనౌక పమ్మీ రవి ప్రజా గాయకులు బొమ్మెర ముత్యం నాగేశ్వరరావు 32వ డివిజన్ నాయకులు పార్టీ ఎస్సీ సెల్ నగరనాయకులు తోళ్ళ రాకేష్ జొన్నలగడ్డ ప్రభు రామ్ నంబర్ల వెంకట కర్ణ బాకీ ఉపేందర్ జంగం ప్రభాకర్ నైన్ ఆరపు ప్రసాద్ గోపి మధు తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. సమాజ సేవ, సామాజిక న్యాయం సాధనలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

**- మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

ఖమ్మం జూన్ 09( ప్రజా కలం న్యూస్ )

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

**- 14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం. 24వేల పైచిలుకు దరఖాస్తులు**

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటుఅంతర్గతరహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

**- భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం



లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**- ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు**

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

**- నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు**

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**- ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు, పదేళ్లు దొరపాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో, స్వలాభం కోసం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని, వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారేశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శల్లో ప్రజలకు ఉపయోగపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా సానుకూలంగా తీసుకుని తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన వారు కేవలం కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాదని, అన్ని పార్టీలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా మా సమస్యలు తీరుస్తుందనే అచంచల విశ్వాసం ప్రజల్లో కనిపించిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు.. ఏవైనా సరే ఓటరు స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఎస్ఆర్ యూనివర్సిటీ లో ఘనంగా 4వ స్నాతకోత్సవం..

## పద్మశ్రీ డాక్టర్ దీపికా రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం - సుమారు 1,500 మంది విద్యార్థులకు డిగ్రీల ప్రదానం

హనుమకొండ జూన్ 9
ప్రజా కలం ప్రతినిధి

వరంగల్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీ తన 4వ స్నాతకోత్సవ వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ రాజేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఎ.వరదా రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ స్నాతకోత్సవానికి ప్రముఖ విద్యావేత్త, బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్, ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ వి.రామ్‌గోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన కూచిపూడి నృత్య కళాకారిణి,పద్మశ్రీ అవార్డు గ్రహీత దీపికా రెడ్డికి భారతీయ సాంప్రదాయ నృత్య కళల పరిరక్షణ,ప్రాచుర్యం మరియు అభివృద్ధికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఎస్ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా) ప్రదానం చేసింది.సాంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్‌తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ విశ్వవిద్యాలయ నివేదికను సమర్పించారు విద్యా,పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమల భాగస్వామ్యాలు,అంతర్జాతీయ సహకారాలు,భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు.ఎస్ఆర్ యూనివర్సిటీ వరుసగా నాలుగు సంవత్సరాలుగా ఎన్ఐఆర్ఎఫ్ టాప్-100లో స్థానం పొందిన విషయాన్ని,అలాగే 2026 టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ స్థాయిలో 801-1000 ర్యాంక్,కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగాల్లో 601-800 ర్యాంకులు సాధించిన విషయాన్ని ప్రస్తావించారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ వి.రామ్‌గోపాల్ రావు తన ప్రసంగంలో పట్టభద్రులను అభినందిస్తూ జీవితాంతం నేర్చుకునే తత్వం,సృజనాత్మకత,పట్టుదల మరియు విలువల ఆధారిత నాయకత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు.తెలంగాణలోని చిన్న పట్టణం నుంచి ఐఐటీ ఢిల్లీ డైరెక్టర్‌గా, బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్‌గా ఎదిగిన తన ప్రయాణాన్ని వివరిస్తూ, విజయానికి కృషి,నిజాయితీ మరియు అంకితభావమే మూలమని పేర్కొన్నారు.అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.గౌరవ డాక్టరేట్ స్వీకరించిన దీపికా రెడ్డి తన ప్రసంగంలో ఐదు దశాబ్దాల నృత్య ప్రస్థానంలో నేర్చుకున్న అనుభవాలను పంచుకున్నారు.అభిరుచి,పట్టుదల, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.విద్య అనేది కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా సమాజంపై సానుకూల ప్రభావం చూపే విలువలను అందించేదన్నారు.ఛాన్సలర్ ఎ.వరదా రెడ్డి తన అధ్యక్ష ప్రసంగంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి,నాణ్యమైన విద్య, విలువల ఆధారిత అభ్యాసానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్రను ప్రత్యేకంగా కొనియాడారు. సమాజ సేవ, జాతీయాభివృద్ధి కోసం తమ జ్ఞానం, నైపుణ్యాలను వినియోగించాలని పట్టభద్రులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు,వెండి,కాంస్య పతకాలు, ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. డాక్టర్ ఆఫ్ సైన్స్, పీహెచ్‌డీ,అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ),పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) తదితర కోర్సులకు చెందిన సుమారు 1,500 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమ ముగింపులో వైస్ ఛాన్సలర్ పట్టభద్రుల ప్రతిజ్ఞను చేయించగా,విద్యార్థులు నైతిక విలువలు,వృత్తి నిబద్ధత, పర్యావరణ పరిరక్షణ,జాతీయ సమైక్యతకు కట్టుబడి సమాజ అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఛాన్సలర్ స్నాతకోత్సవాన్ని అధికారికంగా ముగిసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రో-ఛాన్సలర్ ఎ. మధుకర్ రెడ్డి,ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.మహేష్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. వెంకట రమణారావు,డీన్ ఆపరేషన్స్ అండ్ గ్రోత్ ప్రొఫెసర్ ఆర్. అర్చనా రెడ్డి, డైరెక్టర్ ఐక్యూఏసీ ప్రొఫెసర్ పి.వి. రాజశేఖర్,డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ ఎ.వి.వి. సుధాకర్,వివిధ పాఠశాలల డీన్లు,విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది,పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కాళేశ్వరంలో ఐజేయూ జిల్లా సమావేశంలో మల్హార్ పాత్రికేయులు




మల్హార్, జూన్ 09 ప్రజాకలం ప్రతినిధి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మంగళవారం కాళేశ్వరంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముందు యూనియన్ నాయకులు, పాత్రికేయులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి, శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, హెల్త్ కార్డ్ సభ్యుడు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 29న భూపాలపల్లిలో జరగబోయే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విస్తృత స్థాయి జిల్లా సమావేశంలో మల్హార్ రావు మండల జర్నలిస్టులు ముడితనపల్లి ప్రభాకర్, చొప్పరి రాజయ్య, పంతకాని సంపత్, చొప్పరి రాజు, లింగన్నపేట శ్రీనాథ్, రావుల ఆంజనేయులు, మూడుగూరి నాగరాజుతో పాటు ఆయా మండలాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో పోలీసుల దాడి

## హెచ్ఆర్సీని ఆశ్రయించిన బాధితుడు




మల్హార్, జూన్ 09 ప్రజాకలం ప్రతినిధి : కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో తనపై జరిగిన పోలీసుల దాడి ఘటనపై తాడిచెర్ల గ్రామానికి చెందిన మేరుగు రమేష్ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ నెల 5న కుటుంబ వివాదానికి సంబంధించిన కేసు విచారణ నిమిత్తం తనను కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారని స్టేషన్‌లో తనపై శారీరక దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు తెలిపాడు. దాడి కారణంగా కాలికి తీవ్ర గాయం కావడంతో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు, వైద్యులు ఫ్రాక్చర్‌గా నిర్ధారించి ప్లాస్టర్ వేశారని బాధ్యులైన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో మానవ హక్కుల కమిషన్ కు వివరించారు.

# రోడ్డు ప్రమాద భీమా చెక్ ను అందజేసిన సీపీ



హనుమకొండ జూన్ 9 ప్రజా కలం ప్రతినిధి

రోడ్డు ప్రమాదం మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా మంగళవారం ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ.ఆర్. కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఆర్. సతీష్ గత సంవత్సరం మే 15వ తారీకు స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు.దీనితో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందజేయాలని సీపీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి,సురేష్ కుమార్, సూపరింటెండ్ సంధ్య,సహాయకులు తులసి పాల్గొన్నారు.

# కామారెడ్డిలో యూరియా కష్టాలు

కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. యాప్ విధానం ద్వారా యూరియాను బుక్ చేసుకోవడం కష్టమవుతుందంటూ సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూరియాను యాప్ విధానం ద్వారా అందించడం రద్దుచేసి మ్యానువల్ పద్ధతిలో అందించాలని రైతుల డిమాండ్. సదాశివ నగర్ మండలం పద్మా జీవాడి ఎక్స్ రోడ్ సొసైటీ ముందు ఆందోళనకు దిగారు. యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుందని, కాంగ్రెస్ నాయకులకు కనుసన్నల్లోనే యూరియా అందజేస్తున్నారని సొసైటీ ముందు నిరసన తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ఏ ఒక్క సొసైటీలో యూరియా దొరకడంలేదు. బాన్సువాడ నియోజకవర్గంలోని నరసుర్లాబాద్, బీర్కూర్ మండలంలోని రైతులకు దొరకడంలేదు. మహారాష్ట్రలోని దెగ్లూరు నుండి యూరియాను రైతులు బ్లాక్ మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

# కోరుట్లలో కనిపించకుండా పోయిన యువకుడి కేసులో విషాదాంతం

## తన కొడుకు ఎక్కడున్నాడో తెలిస్తే చెప్పండి అంటూ తల్లి ఆవేదన

కోరుట్ల : కోరుట్లలో కనిపించకుండా పోయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు గుర్తించారు.జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామం నుండి అంకం రాహుల్ అనే యువకుడు వచ్చి సైదాబాద్ మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3తీట ఇయర్ చదువుతున్నాడు. గత నెల 27వ తేదీన టూర్కు వెళ్తున్నానని చెప్పి కాచిగూడలో ఎంఎంటీఎస్ రైలు ఎక్కి, సికింద్రాబాద్ నుండి శబరి ఎక్స్ప్రెస్లో ఒంగోలు పరిధిలోని సింగరాయకొండ చేరుకుని అక్కడ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 30వ తేదీన గుర్తుతెలియని వ్యక్తిగా సింగరాయకొండ పోలీసులు కేసు నమోదు చేసారు.31వ తేదీనమిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణచేపట్టగా, సింగరాయకొండలో రైలు దిగి ఆత్మహత్యకు పాల్పడినట్టు కాచిగూడ పోలీసులు గుర్తించారు.

# స్వర్గీయ బెల్లంకొండ మల్హార్ రావు 37 వ వర్ధంతి వేడుకలు

మల్హార్, జూన్ 09 ప్రజాకలం ప్రతినిధి...

మల్హార్ మండలాభివృద్ధి ప్రదాత, స్వర్గీయ బెల్లంకొండ మల్హార్ రావు గారి 37వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని కోయ్యూర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన మల్హార్ రావు విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ జెడ్పీటీసీ గోనే శ్రీనివాస్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నాడు సర్పంచ్‌గా, ఎంపీపీగా మల్హార్ రావు మండల అభివృద్ధికి బీజం వేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.నాగులమ్మ ఆలయం నుంచి మల్హారం తాడిచర్ల వరకు రోడ్ల నిర్మాణం కోసంఅధికారులను సైతం ఎదిరించి, ప్రజల అవసరాల కోసం పోరాడిన గొప్ప స్ఫూర్తిని చాటారన్నారు. 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాటం చేసిన కొమురం భీం స్ఫూర్తితో మల్హార్ రావు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అడవులు అడ్డంగా ఉన్నా రోడ్ల నిర్మాణం చేయించిన గొప్ప నాయకుడని కొనియాడారు.ఆ తర్వాత జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. మల్హార్ రావు ఆలోచనలు, ఆకాంక్షలను, ఆశయాలను మండల ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పుట్టిన వాళ్లు ఏ విధంగా ఉంటారో, ప్రజలను వాడుకునే వాళ్లు ఏ విధంగా ఉంటారో చాటి చెప్పిన నిన్నటి రోజులు చీకట్లోనే ఉంటాయని ఆయన వివరించారు. మల్హార్ రావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మాజీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, నాయకులు వాల యాదగిరి రావు, వారనాసి వరప్రసాద్, మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, సర్పంచ్ అజ్మీరా సారక్క, నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, అన్నమనేని మధుసూదన్ రావు, బోయిని రాజయ్య యాదవ్, డిల్లీ రాజు, అజ్మీరా సమ్మక్క, సుంకు రామన్న, ఇనుముల సతీష్, అయూబ్ ఖాన్, రావుల మొగిలి, భద్రప్ప సమ్మయ్య, శేఖర్, వెంకట్ చారి, రాజబాబు, వెంకట్, సురేష్, బూడిద సదానందం, ఇండ్ల మణి, దేవ్, రఘువరన్, మల్లేష్, పొట్ట రవి, ప్రశాంత్, మధు, శేఖర్, సురేష్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏఐసీసీ రేసులో...



హైదరాబాద్ : తెలంగాణ నుంచి ఏఐసీసీలో ఎవరెవరికి చోటు దక్కే అవకాశం ఉంది? ఒకరిద్దరు మంత్రుల్ని కూడా పార్టీ హెడ్క్వార్టర్స్‌కు పంపుతారన్నది నిజమేనా? అసలు మార్పుల విషయమై కాంగ్రెస్ వర్గాల అంచనాలు ఎలా ఉన్నాయి? దేశ వ్యాప్తంగా పార్టీ ప్రక్షాళనకు డిసైడ్ అయ్యింది కాంగ్రెస్ అధిష్టానం. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నాయకుల సేవలు ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ గురించి ప్రస్తుతం పార్టీ వర్గాల్లో రకరకాల ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో భారీ మార్పులు ఉంటాయన్న సంకేతాల నడుమ తెలంగాణ నాయకుల స్థానం ఎక్కడన్న ఆరాలు మొదలయ్యాయి. రాష్ట్రం నుంచి ఏఐసీసీలో ఎవరికి చోటు దక్కుతుంది..? ఇక్కడి సీనియర్ నాయకుల సేవల్ని అక్కడ వాడుకోవాలని భావిస్తోందా..!? ఇంతకీ? తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఎవరు ఏఐసీసీలోకి వెళ్ళబోతున్నారనే చర్చలు పార్టీ వర్గాల్లో జోరుగా జరుగుతున్నాయి. సాధారణంగా ఏఐసీసీ పోస్టుల భర్తీ విషయంలో అన్ని రాష్ట్రాలకు వాటా దక్కుతుంది. అవసరం, అవకాశాన్ని బట్టి ప్రాధాన్యతలు మాత్రమే మారుతుంటాయి. తెలంగాణ నుంచి చాలామంది నాయ కులు ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శులుగా బాధ్యతల్లో ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, మధుయాష్కీ.. చిన్నారెడ్డి..వంశీ సంపత్ లాంటి వాళ్ళు ఆ పదవుల్లో ఇంకా కొనసాగుతున్నారు. ఈసారి ఏఐసీసీలో అధికార ప్రతినిధులు.. మరి కొన్ని పదవుల్లో కూడా తెలంగాణకి ప్రాధాన్యత దక్కే అవకాశం లేకపోలేదు. అయితే దానికి అనుబంధంగా మరో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. రాష్ట్రంలో క్యాబినెట్ విస్తరణ గనుక జరిగితే ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తారన్న ప్రచారం ఉంది. అందులోనూ కీలకంగా ఉండే వాళ్లనే బయటికి పంపుతారన్న ప్రచారంతోఒకవేళ అదే జరిగితే వాళ్లని ఎలా సంతృప్తి పరుస్తారన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేబినెట్ నుండి తప్పించే పరిస్థితే ఉంటేసదరు నేతల్ని ఏఐసీసీలోకి తీసుకుని పొరుగు రాష్ట్రాలకు పార్టీ ఇన్చార్జ్‌లుగా పంపవచ్చని తెలుస్తోంది. పార్టీలో కీలకంగా క్రియాశీలకంగా పని చేసిన వాళ్ళేగనక ఆ లిస్ట్‌లో ఉంటే ఏఐసీసీలోకి తీసుకోవాలన్న ఆలోచన కూడా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. మంత్రులను పక్కనబెడితే పార్టీ కోసం పని చేస్తున్న వారిలో మరికొందరిని అధిష్టానం హెడ్ క్వార్టర్స్‌లోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఎఐసిసిలో ఉన్న వాళ్లను కంటిన్యూ చేస్తారా..? లేదంటే కొత్త వారిని కూడా తీసుకుంటారా అనేది ? వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# సిద్దిపేట రైల్వే స్టేషన్ పనులు పూర్తి

మెదక్ : తెలంగాణలో మరో రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసుకుని.. ప్రారంభోత్సవానికి రెడీ అయింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి రైలు స్టేషన్ పనులు దాదాపు పూర్తి అయినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాజీవ్ రహదారికి పక్కనే, కొమురవెల్లి మల్లన్న ఆలయానికి దగ్గర్లో ఉండే ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే.. ఆ పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం, కొత్త రైలు మార్గాలు, పాత రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తోంది.

దీంతో తెలంగాణలో ఇప్పటికే పలు కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణాలు పూర్తై అందుబాటులోకి రాగా.. మరికొన్నింటి నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. ఇక కొన్ని రైల్వే స్టేషన్‌లకు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణలో ప్రముఖ దేవస్థానమైన కొమురవెల్లి మల్లన్న ఆలయానికి అతి దగ్గర్లో కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతోంది.

# వరంగల్ ఎనమాముల మార్కెట్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన తోట పవన్



హనుమకొండ జూన్ 9
ప్రజా కలం ప్రతి నిధి

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమితులైన పులి ప్రియాంక అనిల్ కు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి, యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్..ఈ సందర్భంగా ఆమె విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించి,రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

**- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం**



ఖమ్మం, జూన్ 09( ప్రజా కలం న్యూస్)

రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ కు వ్యతిరేకంగా స్థానికుల ధర్నా

సికింద్రాబాద్ : సెల్ టవర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కాంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు స్థానికులు ధర్నా చేశారు. కాంటోన్మెంట్ లోని భూసరెడ్డి గూడలో సెల్ టవర్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ సెల్ టవర్ ఏర్పాటు వలన భూసరెడ్డి గూడ,ఎల్ఐసీ కాలనీ,భాస్కర్ రావు గార్డెన్ తదితర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. డీసీపీ కి, బోర్డు సీఈఓ కు గతంలోనే పిర్యాదు చేయడం జరిగిందని, కానీ పని ఆపకుండా యధావిధిగా సాగితుందని, సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్న స్థలం కూడా ఎయిర్ లైన్స్ కు సంబందించినదని వివాదంలో ఉన్నదని చెప్పారు. అటువంటి స్థలంలో సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతులు ఏ విదంగా ఇచ్చారని ప్రశ్నించారు.

# సేమ్ సెంటర్... సేమ్ ప్లేస్...

## ఎటాక్ మోడ్ లో గులాబీ దళం

వరంగల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్లాన్ చేస్తోంది బీఆర్ఎస్. ఆ ఊపులోనే... అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు పావులు కదుపుతోంది. అందుకోసం ఎన్నికల ప్రచారంలో హస్తం నేతలు ఇచ్చిన హామీలు, గ్యారంటీలనే అస్త్రాలుగా వాడాలనుకుంటోందట. అసెంబ్లీ ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్ నేతలు రకరకాల డిక్లరేషన్స్ ప్రకటించగా. ఇప్పుడు వాటి అమలు కోసం వత్తిడి చేయడంతో పాటు చేయకుంటే ప్రజల్లోకి వెళ్ళి ఉద్యమ రూపం తీసుకువచ్చేందుకు ప్లానింగ్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే డిక్లరేషన్స్ ప్రకటించిందో ఇప్పుడు అదే ప్రాంతాలకు అక్కడి నుంచే సమరానికి సై అంటోంది గులాబీ దళం. రెండు నెలల క్రితం వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభను అలాగే నిర్వహించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అక్కడే రైతు డిక్లరేషన్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, సీనియర్ నేతలందరూ హాజరైన ఈ సమావేశం బాగా సక్సెస్ అయిందనట్టు బీఆర్ఎస్ భావిస్తోంది. అయితే అదే ఊపుతో నెలకో సభ పెట్టి దూకుడుగా ముందుకు వెళ్ళాలని అనుకున్నా ఆ పని జరగలేదు. ఊపు వచ్చాక ఒక్కసారిగా పార్టీ పెద్దలు ఎందుకు ఆగారో అర్థంగాక కింది స్థాయిలో బుర్ర గోక్కుంటున్నారు. రైతుల తర్వాత వెంటనే కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ మీద పోరాటం చేయాలని భావించింది బీఆర్ఎస్. ఈ నెలలో ఆ సభ నిర్వహిస్తారని మొదట చెప్పినా.. ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అలా ఎందుకంటే ప్లానింగ్ మారింది, డిఫరెంట్‌గా ఉండబోతోందన్నది పార్టీ వర్గాల ఆన్సర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి తమ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం వారిచ్చిన హామీలు, గ్యారంటీలే అన్నది బీఆర్ఎస్ భావన. వాటిని అమలు చేయలేదని నిరూపించడమే తమకు ప్రధానం అంటున్నారు గులాబీ సీనియర్స్. అలాంటి ఆయుధాన్ని వెంట వెంటనే వాడేస్తే ఎన్నికల నాటికి వాడకం కోసం ఏమీ మిగలవని, అధికార కాంగ్రెస్‌పై పోరాటానికి వీటిని పద్ధతిగా వాడాలని డిసైడయ్యారట. మొత్తాన్ని ఒకేసారి ఉపయోగించకుండా మెల్లిగా, టైం చూసి ఒక్కొక్క అస్త్రాన్ని బయటికి తీసి ప్రభుత్వం మీద ప్రయోగించాలనుకుంటున్నట్టు సమాచారం. యూత్ డిక్లరేషన్‌పై పోరాటాన్ని వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. ఒక డిక్లరేషన్‌పై పోరాట సభకు, మరో దానికి మధ్య కనీసం ఆరు నెలల గ్యాప్ ఉంటే బాగుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారట. అందుకోసమే రైతు డిక్లరేషన్ పై పోరాటం సక్సెస్ అయిన ఈ సమయంలో వచ్చే ఐదారు నెలలు దాని గురించే మాట్లాడుకునేలా చేసి అదే అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని.. తర్వాత యూత్ డిక్లరేషన్, దాని తర్వాత బీసీ డిక్లరేషన్ లాంటి అంశాలను తీసుకోవాలనుకుంటున్నట్టు సమాచారం. ముందు ఒక కార్యక్రమం చేసి ఆ హీట్ తగ్గకుండా జాగ్రత్తపడుతూ అది కాస్త తగ్గుతుందనుకున్నప్పుడు మరో అస్త్రాన్ని బయటికి తీసి ఆ టెంపోని అలాగే మెయిన్‌టెయిన్ చేయాలనుకుంటున్నట్టు సమాచారం. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వం మీద పోరాటానికి కలిసి వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకూడదన్నది బీఆర్ఎస్ భావన. ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నందున ఆరు నెలలకో పెద్ద బహిరంగ సభ పెట్టి డిక్లరేషన్స్ మీద పోరాటాలకు సిద్ధమవుతోంది కారు పార్టీ. దాన్ని అలా కొనసాగిస్తే ఎన్నికల నాటికి బాగా ఉపయోగపడుతుందని లెక్కలేస్తున్నారు.

**మరో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీసీ నేత.**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది బీఆర్ఎస్ అధిష్టానం. అందులో భాగంగా సభ్యత్వ నమోదును ప్రయారిటీలో తీసుకుని ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయి ఇన్చార్జ్‌లను నియమించారు. ఆపని పూర్తవగానే...గ్రామ, మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఈసారి ఆ కార్యవర్గమే సంచలనం అయ్యే అవకాశం ఉందని చెప్పుకుంటున్నాయి గులాబీ వర్గాలు. వెనుకబడిన తరగతులకు ప్రతినిధిగా పార్టీలో ఓ పెద్ద పోస్ట్ క్రియేట్ చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ




అధ్యక్షుడిగా కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ ఉన్నారు. పార్టీ వ్యవహారాలన్నీ ఈ రెండు పదవుల చుట్టూనే తిరుగుతుంటాయని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే ఇక్కడే కొత్త ఆలోచన చేస్తోందట అధిష్టానం. కుటుంబ ముద్ర నుంచి బయటపడటంతో పాటు సామాజిక సమీకరణల్ని గట్టిగా పాటిస్తున్నామని చెప్పే క్రమంలో కటీఆర్‌కు సమాంతరంగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌ని సృష్టించాలనుకుంటున్నట్టు సమాచారం. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగే సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాన్ని కూడా చేపట్టాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఆ పోస్ట్‌లో ఒక బీసీ నేతను నియమించాలనుకుంటున్నారన్నది బీఆర్ఎస్ ఇంటర్నల్ టాక్. కొత్తగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఏర్పాటు చేయడానికి చాలా కారణాలు ఉన్నాయని అంటున్నారు పార్టీ నేతలు. ప్రస్తుతం దేశంతో పాటు రాష్ట్రంలో కూడా బీసీ ఉద్యమం వాయిస్ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పదేపదే చెబుతోంది. ఈ సమయంలో బీసీలకు న్యాయం చేసేది తామేనని చెప్పుకునే క్రమంలో కేటీఆర్ స్థాయికి సమానంగా ఉండే మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ సృష్టించి దాన్ని బీసీ నేతలు ఇవ్వాలని భావిస్తున్నారట. అలా.. బీసీ నేతకు పార్టీలో కేటీఆర్‌తో సమాన స్థాయి ఇవ్వడం ద్వారా బలహీనవర్గాలకు ప్రాధాన్యం, కుటుంబ ముద్ర చెరిపేసుకోవడం లాంటి బహుళ లక్ష్యాలను సాధించాలనుకుంటున్నట్టు సమాచారం.

ఆ కొత్త పదవికి ఎవర్ని ఎంపిక చేయాలనే దానిపై కూడా కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్టు చెబుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు, హైదరాబాద్ మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి ఆ జిల్లాలకు సంబంధించిన నేతను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటిస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ముందు వరసలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తలసాని గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్నారు. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోనే సమావేశాలు జరుగుతున్నాయి. వచ్చే గ్రేటర్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయనకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారన్న అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరోవైపు తలసానితో పాటు మరికొంత మంది బీసీ నేతల పేర్లు కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రేస్‌లో వినిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా నుంచి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉందట. ఉత్తర తెలంగాణలో కీలక నేతగా ఉన్న మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేరు కూడా బీసీ కోటాలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే పార్టీలో సీనియర్ నేత అయిన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయట. దీంతో ఫైనల్‌గా కొత్త పదవి ఎవర్ని వరిస్తుందోనని ఆసక్తిగా చూస్తున్నాయి గులాబీ వర్గాలు.

# 'మీ భూమి – మీ హక్కు' రైతులకు సరికొత్త క్యూఆర్ కోడ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతం గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మీ భూమి – మీ హక్కు' లో పాల్గొన్న ఆయన, రైతులకు సరికొత్త క్యూఆర్ కోడ్, బార్ కోడ్ లతో కూడిన పటిష్టమైన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన భూ రికార్డుల తారుమారును సరిదిద్ది, సరికొత్త బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భూములకు రక్షణ కల్పించే ఈ వేదికపై నుండి సీఎం చంద్రబాబు ప్రతిపక్ష వైసీపీపై నిప్పులు చెరిగారు. సిద్ధాంతం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. వినుకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హైదరాబాద్‌లో చేసిన రూ. 1500 కోట్ల భూ కబ్జా ఉదంతాన్ని తీవ్రంగా ప్రస్తావించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇక్కడ తన ఆటలు సాగవనే భయంతో సదరు నేత తెలంగాణకు పారిపోయారని ఎద్దేవా చేశారు. అక్కడ గండిపేట పరిధిలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ జీవోలతో ఏకంగా రూ. 1,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి రికార్డులు తారుమారు చేశారన్నారు. ఇంత పెద్ద దగాకు తెగబడిన నేతను ఆ పార్టీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదు అని చంద్రబాబు నిలదీశారు. తప్పు చేసిన వారిని వెనకేసుకు రావడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పాస్ పుస్తకాలపై రైతుల ఫోటోలు తీసేసి, అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. భూమి మీది, కష్టం మీది.. కానీ ఫోటో మాత్రం సైకోదా పొలాల్లో కూడా రైతులను వదిలిపెట్టకుండా పీడించారు. ఇలాంటి పిచ్చి తుగ్లక్ చర్యలకు ట్రీట్‌మెంట్ ఎక్కడుందో చెప్పండి.. ఆ పార్టీ నేతలందరికీ అక్కడే వైద్యం ఇప్పిద్దాం అంటూ బాబు వేసిన సెటైర్లకు సభలో నవ్వులు పూశాయి. దొంగతనాలు, నేరాలు చేయడంలో గొడ్డలి పార్టీ సిద్ధహస్తులని, తాము తప్పులు చేస్తూ నిందలు మాత్రం ఎదుటివారిపై వేయడం వారి నైజమని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా విధానం, పరీక్షల నిర్వహణపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను చంద్రబాబు తిప్పికొట్టారు. అసలు పరీక్షలంటే ఏంటో తెలియని వాళ్ళు, విద్యా వ్యవస్థను ఎలా నడిపాలో కనీస అవగాహన లేని వాళ్ళు, రిజర్వేషన్ల ప్రాథమిక సూత్రాలు తెలియని అజ్ఞానులు ఈరోజు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము సంస్కరణలు తెస్తుంటే, తట్టుకోలేక విషప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. భూమాఫియా, అక్రమార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఏ రౌడీ, ఏ కబ్జాకోరు అయినా తోక తిప్పి ఎక్కువ చేస్తే.. వాడి తోక కత్తిరించి నడిబజారులో నిలబెడతాను అని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వంలో సామాన్యుడి ఆస్తికి, భూమికి పూర్తి రక్షణ ఉంటుందని, భూములను లాక్కునే సైకోల రాజ్యాంగానికి చరమగీతం పాడామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భూ రికార్డుల డిజిటలైజేషన్, పారదర్శకత కోసం దేశంలోనే మొదటిసారిగా బ్లాక్‌చైన్ ఆధారిత ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థను తీసుకొచ్చామని చంద్రబాబు ప్రకటించారు. ప్రతి భూమికి శాశ్వత డిజిటల్ ఐడీ ఇస్తున్నామని, దీనివల్ల భవిష్యత్తులో ఎవరూ రికార్డులను ట్యాంపర్ చేయలేరని వివరించారు. గత ప్రభుత్వ తప్పులన్నింటినీ కడిగేసి, నిజమైన రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ 'మీ భూమి – మీ హక్కు' ద్వారా రక్షణ కవచం ఏర్పాటు చేస్తున్నామని సిద్ధాంతం వేదికగా చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.

# సొంత ఖర్చులతో పొలాల రస్తా మరమ్మత్తులు చేసుకుంటున్న రైతన్నలు

శిరివెళ్ల : సిరివెళ్ల మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామాల రైతులు సొంత ఖర్చులతో పొలం ఆయకట్టు మరమ్మతులు చేసుకుంటున్నారు. సిరివెళ్ల మజారా గ్రామం కొట్టాలపల్లి మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న మౌలిక వసతులు చేపట్టకపోవడంతో రైతన్నలు సొంత ఖర్చులతో రహదారి బాగు చేసుకోవడం జరుగుతున్నదని కొట్టాలపల్లి గ్రామాల రైతులు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ మజారా గ్రామం పై చిన్నచూపు చూడడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని దశాబ్దాల కాలం నుండి పొలాల రస్తాలు గుంతల మయంగా మారి ధాన్యం ఇళ్లకు తెచ్చుకోవాలన్నా ఎరువుల బస్తాలు పొలాలకు తీసుకొని పోవాలన్న అష్ట కష్టాలు పడుతున్నామని ఆయా గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలోని కొందరు రైతులు సొంత ఖర్చులు వెచ్చించుకొని పొలాలకు వెళ్లే రస్తాలను మరమ్మతులు చేసుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా కొట్టాలపల్లి పొలిమేర పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ సర్వే నెంబర్లు గల భూమిపై ఇతర గ్రామాల పెత్తనం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ గ్రామంలో సెంటు సాగు భూమి లేని వారు నివసించేందుకు సొంత స్థలం లేని పేదలు ఉన్నారని తమ గ్రామ పరిధిలో ఉన్నటువంటి వంక వెంబడి ముళ్ళ పొదలు బలమైన మొద్దులు వృక్షాలు తొలగించి సాగు చేసుకునేందుకు అర్హులైన పేదలు ఉన్నారని కొట్టాలపల్లె గ్రామస్తులు తెలియజేశారు. కొట్టాలపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ డిమాండ్ చేస్తున్న మరో మజారా గ్రామం లో కలపవద్దని అధికారులకు అర్జీలు ఇచ్చిన గ్రామస్తులు తమ గ్రామంలోని ప్రభుత్వ రెవెన్యూ భూములపై పెత్తనం ఏమిటని వారు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపించినందున ప్రభుత్వం స్పందించడానికి సమయం పడుతుందని భావించి అధిక లోతు గుంతల మయంగా మారిన పొలాల రస్తాలను వంకలోని ఇసుకతో గుంతలు చదును చేసుకుంటూ అధికవ్యన్ని భరిస్తున్నామని ఈ సందర్భంగా సారెడ్డి నరసింహారెడ్డి, సారెడ్డి ప్రతాపరెడ్డి, సారెడ్డి సుధాకర్ రెడ్డి, సారెడ్డి రంగారెడ్డి ఇతర రైతులు తెలియజేశారు.

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి




## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల : నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. " నక్ష " సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పకడ్బందీగా పూర్తి చేయిస్తాం**

వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు

# గ్రేటర్ లో టీడీపీ పోటీ...

హైదరాబాద్ : ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది. మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

# నిట్ట నిలువునా చీలిన తృణమూల్

కోల్ కత్తా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి జాతీయ రాజకీయాల్లో ఊహించని కోలుకోలేని దెబ్బ తగిలింది. బెంగాల్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే, ఇప్పుడు ఆ పార్టీ పార్లమెంటరీ వింగ్‌లోనూ భారీ చీలిక స్పష్టమైంది. టీఎంసీకి చెందిన దాదాపు 20 మంది లోక్‌సభ సభ్యులు తాము కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా లేఖ రాశారు. ఈ తిరుగుబాటుకు నేతృత్వం వహించిన సీనియర్ టీఎంసీ ఎంపీ, బారాసత్ నియోజకవర్గ ప్రతినిధి కాకోలి ఘోష్ దస్తీదార్ ఢిల్లీలో మీడియాకు ఈ సంచలన వివరాలను వెల్లడించారు. 20 మంది లోక్‌సభ ఎంపీలం ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ మేరకు మా నిర్ణయాన్ని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ ద్వారా తెలియజేసాం అని ఆమె ప్రకటించారు. బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాలను తాము అంగీకరిస్తున్నామని, తమ భవిష్యత్తు రాజకీయ పంథా ఎన్డీయేతోనే సాగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్‌కు 28 మంది ఎంపీల బలం ఉంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడకుండా లోక్‌సభలో అధికారికంగా చీలిక తెచ్చి ప్రత్యేక గ్రూపుగా ఏర్పడాలంటే కనీసం మూడింట రెండొంతుల మంది అంటే.. 19 మంది ఎంపీల మద్దతు అవసరం. ఇప్పుడు కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని అసంతృప్త గ్రూపులో సరిగ్గా 20 మంది ఎంపీలు ఉండటంతో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా వీరంతా ఎన్డీయే వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది. ఈ ఎంపీలంతా కలిసి అభిషేక్ బెనర్జీని తమ పార్లమెంటరీ పార్టీ నేత పదవి నుండి తొలగించి, విడిగా కూర్చోవడానికి అనుమతించాలని స్పీకర్‌ను కోరనున్నారు. ఒకవైపు తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా కూటమి సమావేశానికి హాజరైన సమయంలోనే, ఆమెకు తెలియకుండా ఈ 20 మంది ఎంపీలు ఢిల్లీలోని ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని, కేవలం జూనియర్ నేతలకు, కొద్దిమందికే ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను అవమానిస్తున్నారని తిరుగుబాటు నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేయగా, ఆ మంటలు ఇప్పుడు లోక్‌సభ ఎంపీల దాకా పాకాయి. ఈ పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత సౌగతా రాయ్ స్పందిస్తూ, కొందరు ఎంపీలు విడిగా సమావేశమైన మాట వాస్తవమేనని, అయితే వారు ఏం చర్చించారనేది వారికే తెలియాలని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు తమను కూడా సంప్రదించారని, కానీ ఈ వయసులో తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కాగా, కాకోలి ఘోష్ దస్తీదార్ గత కొద్దిరోజులుగా పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై, ముఖ్యంగా ఎంపీ కల్యాణ్ బెనర్జీ దురుసుతనంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తూ పార్టీ అంతర్గత పదవులకు రాజీనామా చేశారు.




# బద్వేలు నియోజకవర్గంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు

## - పలువురు టిడిపి నాయకులను కలుస్తున్న సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు : బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా సూర్య నారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారు కావడంతో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకుంటున్నారు బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండడం కోసం ఆయన ఈ పర్యటనలు మొదలుపెట్టారు అందులో భాగంగా పోరుమామిళ్ళలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి యనమల సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజక వర్గం,పోరుమామిళ్ళ పట్టణంలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ ఆశయాలను బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అనంతరం పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఇంకా పలువురు

# సేమ్ సెంటర్... సేమ్ ప్లేస్...

## ఎటాక్ మోడ్ లో గులాబీ దళం




వరంగల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్లాన్ చేస్తోంది బీఆర్ఎస్. ఆ ఊపులోనే... అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు పావులు కదుపుతోంది. అందుకోసం ఎన్నికల ప్రచారంలో హస్తం నేతలు ఇచ్చిన హామీలు, గ్యారంటీలనే అస్త్రాలుగా వాడాలనుకుంటోందట. అసెంబ్లీ ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్ నేతలు రకరకాల డిక్లరేషన్స్ ప్రకటించగా. ఇప్పుడు వాటి అమలు కోసం వత్తిడి చేయడంతో పాటు చేయకుంటే ప్రజల్లోకి వెళ్ళి ఉద్యమ రూపం తీసుకువచ్చేందుకు ప్లానింగ్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే డిక్లరేషన్స్ ప్రకటించిందో ఇప్పుడు అదే ప్రాంతాలకు అక్కడి నుంచే సమరానికి సై అంటోంది గులాబీ దళం. రెండు నెలల క్రితం వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభను అలాగే నిర్వహించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అక్కడే రైతు డిక్లరేషన్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, సీనియర్ నేతలందరూ హాజరైన ఈ సమావేశం బాగా సక్సెస్ అయిందనట్టు బీఆర్ఎస్ భావిస్తోంది. అయితే అదే ఊపుతో నెలకో సభ పెట్టి దూకుడుగా ముందుకు వెళ్ళాలని అనుకున్నా ఆ పని జరగలేదు. ఊపు వచ్చాక ఒక్కసారిగా పార్టీ పెద్దలు ఎందుకు ఆగారో అర్ధంగాక కింది స్థాయిలో బుర్ర గోక్కుంటున్నారు. రైతుల తర్వాత వెంటనే కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ మీద పోరాటం చేయాలని భావించింది బీఆర్ఎస్. ఈ నెలలో ఆ సభ నిర్వహిస్తారని మొదట చెప్పినా.. ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అలా ఎందుకంటే ప్లానింగ్ మారింది, డిఫరెంట్‌గా ఉండబోతోందన్నది పార్టీ వర్గాల ఆన్సర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి తమ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం వారిచ్చిన హామీలు, గ్యారంటీలే అన్నది బీఆర్ఎస్ భావన. వాటిని అమలు చేయలేదని నిరూపించడమే తమకు ప్రధానం అంటున్నారు గులాబీ సీనియర్స్. అలాంటి ఆయుధాన్ని వెంట వెంటనే వాడేస్తే ఎన్నికల నాటికి వాడకం కోసం ఏమీ మిగలవని, అధికార కాంగ్రెస్‌పై పోరాటానికి వీటిని పద్ధతిగా వాడాలని డిసైడయ్యారట. మొత్తాన్ని ఒకేసారి ఉపయోగించకుండా మెల్లిగా, టైం చూసి ఒక్కొక్క అస్త్రాన్ని బయటికి తీసి ప్రభుత్వం మీద ప్రయోగించాలనుకుంటున్నట్టు సమాచారం. యూత్ డిక్లరేషన్‌పై పోరాటాన్ని వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. ఒక డిక్లరేషన్‌పై పోరాట సభకు, మరో దానికి మధ్య కనీసం ఆరు నెలల గ్యాప్ ఉంటే బాగుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారట. అందుకోసమే రైతు డిక్లరేషన్ పై పోరాటం సక్సెస్ అయిన ఈ సమయంలో వచ్చే ఐదారు నెలలు దాని గురించే మాట్లాడుకునేలా చేసి అదే అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని.. తర్వాత యూత్ డిక్లరేషన్, దాని తర్వాత బీసీ డిక్లరేషన్ లాంటి అంశాలను తీసుకోవాలనుకుంటున్నట్టు సమాచారం. ముందు ఒక కార్యక్రమం చేసి ఆ హీట్ తగ్గకుండా జాగ్రత్తపడుతూ అది కాస్త తగ్గుతుందనుకున్నప్పుడు మరో అస్త్రాన్ని బయటికి తీసి ఆ టెంపోని అలాగే మెయిన్‌టెయిన్ చేయాలనుకుంటున్నట్టు సమాచారం. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వం మీద పోరాటానికి కలిసి వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకూడదన్నది బీఆర్ఎస్ భావన. ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నందున ఆరు నెలలకో పెద్ద బహిరంగ సభ పెట్టి డిక్లరేషన్స్ మీద పోరాటాలకు సిద్ధమవుతోంది కారు పార్టీ. దాన్ని అలా కొనసాగిస్తే ఎన్నికల నాటికి బాగా ఉపయోగపడుతుందని లెక్కలేస్తున్నారు.

**మరో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీసీ నేత.**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది బీఆర్ఎస్ అధిష్టానం. అందులో భాగంగా సభ్యత్వ నమోదును ప్రయారిటీలో తీసుకుని ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయి ఇన్చార్జ్‌లను నియమించారు. ఆపని పూర్తవగానే...గ్రామ, మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఈసారి ఆ కార్యవర్గమే సంచలనం అయ్యే అవకాశం ఉందని చెప్పుకుంటున్నాయి గులాబీ వర్గాలు. వెనుకబడిన తరగతులకు ప్రతినిధిగా పార్టీలో ఓ పెద్ద పోస్ట్ క్రియేట్ చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ ఉన్నారు. పార్టీ వ్యవహారాలన్నీ ఈ రెండు పదవుల చుట్టూనే తిరుగుతుంటాయని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే ఇక్కడే కొత్త ఆలోచన చేస్తోందట అధిష్టానం. కుటుంబ ముద్ర నుంచి బయటపడటంతో పాటు సామాజిక సమీకరణల్ని గట్టిగా పాటిస్తున్నామని చెప్పే క్రమంలో కటీఆర్‌కు సమాంతరంగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌ని సృష్టించాలనుకుంటున్నట్టు సమాచారం. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగే సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాన్ని కూడా చేపట్టాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఆ పోస్ట్‌లో ఒక బీసీ నేతను నియమించాలనుకుంటున్నారన్నది బీఆర్ఎస్ ఇంటర్నల్ టాక్. కొత్తగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఏర్పాటు చేయడానికి చాలా కారణాలు ఉన్నాయని అంటున్నారు పార్టీ నేతలు. ప్రస్తుతం దేశంతో పాటు రాష్ట్రంలో కూడా బీసీ ఉద్యమం వాయిస్ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పదేపదే చెబుతోంది. ఈ సమయంలో బీసీలకు న్యాయం చేసేది తామేనని చెప్పుకునే క్రమంలో కేటీఆర్ స్థాయికి సమానంగా ఉండే మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ సృష్టించి దాన్ని బీసీ నేతలు ఇవ్వాలని భావిస్తున్నారట. అలా.. బీసీ నేతకు పార్టీలో కేటీఆర్‌తో సమాన స్థాయి ఇవ్వడం ద్వారా బలహీనవర్గాలకు ప్రాధాన్యం, కుటుంబ ముద్ర చెరిపేసుకోవడం లాంటి బహుళ లక్ష్యాలను సాధించాలనుకుంటున్నట్టు సమాచారం.

ఆ కొత్త పదవికి ఎవర్ని ఎంపిక చేయాలనే దానిపై కూడా కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్టు చెబుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు, హైదరాబాద్ మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి ఆ జిల్లాలకు సంబంధించిన నేతను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటిస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ముందు వరసలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తలసాని గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్నారు. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోనే సమావేశాలు జరుగుతున్నాయి. వచ్చే గ్రేటర్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయనకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారన్న అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరోవైపు తలసానితో పాటు మరికొంత మంది బీసీ నేతల పేర్లు కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రేస్‌లో వినిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా నుంచి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉందట. ఉత్తర తెలంగాణలో కీలక నేతగా ఉన్న మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేరు కూడా బీసీ కోటాలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే పార్టీలో సీనియర్ నేత అయిన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయట. దీంతో ఫైనల్‌గా కొత్త పదవి ఎవర్ని వరిస్తుందోనని ఆసక్తిగా చూస్తున్నాయి గులాబీ వర్గాలు.

## 'మీ భూమి – మీ హక్కు' రైతులకు

# సరికొత్త క్యూఆర్ కోడ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతం గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మీ భూమి – మీ హక్కు' లో పాల్గొన్న ఆయన, రైతులకు సరికొత్త క్యూఆర్ కోడ్, బార్ కోడ్ లతో కూడిన పటిష్టమైన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన భూ రికార్డుల తారుమారును సరిదిద్ది, సరికొత్త బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భూములకు రక్షణ కల్పించే ఈ వేదికపై నుండి సీఎం చంద్రబాబు ప్రతిపక్ష వైసీపీపై నిప్పులు చెరిగారు. సిద్ధాంతం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. వినుకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హైదరాబాద్‌లో చేసిన రూ. 1500 కోట్ల భూ కబ్జా ఉదంతాన్ని తీవ్రంగా ప్రస్తావించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇక్కడ తన ఆటలు సాగవనే భయంతో సదరు నేత తెలంగాణకు పారిపోయారని ఎద్దేవా చేశారు. అక్కడ గండిపేట పరిధిలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ జీవోలతో ఏకంగా రూ. 1,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి రికార్డులు తారుమారు చేశారన్నారు. ఇంత పెద్ద దగాకు తెగబడిన నేతను ఆ పార్టీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదు అని చంద్రబాబు నిలదీశారు. తప్పు చేసిన వారిని వెనకేసుకు రావడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పాస్ పుస్తకాలపై రైతుల ఫోటోలు తీసేసి, అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. భూమి మీది, కష్టం మీది.. కానీ ఫోటో మాత్రం సైకోదా పొలాల్లో కూడా రైతులను వదిలిపెట్టకుండా పీడించారు. ఇలాంటి పిచ్చి తుగ్లక్ చర్యలకు ట్రీట్‌మెంట్ ఎక్కడుందో చెప్పండి.. ఆ పార్టీ నేతలందరికీ అక్కడే వైద్యం ఇప్పిద్దాం అంటూ బాబు వేసిన సెటైర్లకు సభలో నవ్వులు పూశాయి. దొంగతనాలు, నేరాలు చేయడంలో గొడ్డలి పార్టీ సిద్ధహస్తురాలని, తాము తప్పులు చేస్తూ నిందలు మాత్రం ఎదుటివారిపై వేయడం వారి నైజమని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా విధానం, పరీక్షల నిర్వహణపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను చంద్రబాబు తిప్పికొట్టారు. అసలు పరీక్షలంటే ఏంటో తెలియని వాళ్ళు, విద్యా వ్యవస్థను ఎలా నడిపాలో కనీస అవగాహన లేని వాళ్ళు, రిజర్వేషన్ల ప్రాథమిక సూత్రాలు తెలియని అజ్ఞానులు ఈరోజు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము సంస్కరణలు తెస్తుంటే, తట్టుకోలేక విషప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. భూమాఫియా, అక్రమార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఏ రౌడీ, ఏ కబ్జాకోరు అయినా తోక తిప్పి ఎక్కువ చేస్తే.. వాడి తోక కత్తిరించి నడిబజారులో నిలబెడతాను అని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వంలో సామాన్యుడి ఆస్తికి, భూమికి పూర్తి రక్షణ ఉంటుందని, భూములను లాక్కునే సైకోల రాజ్యాంగానికి చరమగీతం పాడామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భూ రికార్డుల డిజిటలైజేషన్, పారదర్శకత కోసం దేశంలోనే మొదటిసారిగా బ్లాక్‌చైన్ ఆధారిత ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థను తీసుకొచ్చామని చంద్రబాబు ప్రకటించారు. ప్రతి భూమికి శాశ్వత డిజిటల్ ఐడీ ఇస్తున్నామని, దీనివల్ల భవిష్యత్తులో ఎవరూ రికార్డులను ట్యాంపర్ చేయలేరని వివరించారు. గత ప్రభుత్వ తప్పులన్నింటినీ కడిగేసి, నిజమైన రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ 'మీ భూమి – మీ హక్కు' ద్వారా రక్షణ కవచం ఏర్పాటు చేస్తున్నామని సిద్ధాంతం వేదికగా చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.

# సొంత ఖర్చులతో పొలాల రస్తా మరమ్మత్తులు చేసుకుంటున్న రైతన్నలు

శిరివెళ్ల : సిరివెళ్ల మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామాల రైతులు సొంత ఖర్చులతో పొలం ఆయకట్టు మరమ్మతులు చేసుకుంటున్నారు. సిరివెళ్ల మజారా గ్రామం కొట్టాలపల్లి మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న మౌలిక వసతులు చేపట్టకపోవడంతో రైతన్నలు సొంత ఖర్చులతో రహదారి బాగు చేసుకోవడం జరుగుతున్నదని కొట్టాలపల్లి గ్రామాల రైతులు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ మజారా గ్రామం పై చిన్నచూపు చూడడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని దశాబ్దాల కాలం నుండి పొలాల రస్తాలు గుంతల మయంగా మారి ధాన్యం ఇళ్లకు తెచ్చుకోవాలన్నా ఎరువుల బస్తాలు పొలాలకు తీసుకొని పోవాలన్న అష్ట కష్టాలు పడుతున్నామని ఆయా గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలోని కొందరు రైతులు సొంత ఖర్చులు వెచ్చించుకొని పొలాలకు వెళ్లే రస్తాలను మరమ్మతులు చేసుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా కొట్టాలపల్లి పొలిమేర పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ సర్వే నెంబర్లు గల భూమిపై ఇతర గ్రామాల పెత్తనం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ గ్రామంలో సెంటు సాగు భూమి లేని వారు నివసించేందుకు సొంత స్థలం లేని పేదలు ఉన్నారని తమ గ్రామ పరిధిలో ఉన్నటువంటి వంక వెంబడి ముళ్ళ పొదలు బలమైన మొద్దులు వృక్షాలు తొలగించి సాగు చేసుకునేందుకు అర్హులైన పేదలు ఉన్నారని కొట్టాలపల్లె గ్రామస్తులు తెలియజేశారు. కొట్టాలపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ డిమాండ్ చేస్తున్న మరో మజారా గ్రామం లో కలపవద్దని అధికారులకు అర్జీలు ఇచ్చిన గ్రామస్తులు తమ గ్రామంలోని ప్రభుత్వ రెవెన్యూ భూములపై పెత్తనం ఏమిటని వారు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపించినందున ప్రభుత్వం స్పందించడానికి సమయం పడుతుందని భావించి అధిక లోతు గుంతల మయంగా మారిన పొలాల రస్తాలను వంకలోని ఇసుకతో గుంతలు చదును చేసుకుంటూ అధికవ్యన్ని భరిస్తున్నామని ఈ సందర్భంగా సారెడ్డి నరసింహారెడ్డి, సారెడ్డి ప్రతాపరెడ్డి, సారెడ్డి సుధాకర్ రెడ్డి, సారెడ్డి రంగారెడ్డి ఇతర రైతులు తెలియజేశారు.

# గ్రేటర్ లో టీడీపీ పోటీ...

హైదరాబాద్ : ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది. మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి




**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**


రాజన్న సిరిసిల్ల : నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. " నక్ష " సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖరులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పకడ్బందీగా పూర్తి చేయిస్తాం**

వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు

# నిట్ట నిలువునా చీలిన తృణమూల్

కోల్ కత్తా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి జాతీయ రాజకీయాల్లో ఊహించని కోలుకోలేని దెబ్బ తగిలింది. బెంగాల్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే, ఇప్పుడు ఆ పార్టీ పార్లమెంటరీ వింగ్‌లోనూ భారీ చీలిక స్పష్టమైంది. టీఎంసీకి చెందిన దాదాపు 20 మంది లోక్‌సభ సభ్యులు తాము కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా లేఖ రాశారు. ఈ తిరుగుబాటుకు నేతృత్వం వహించిన సీనియర్ టీఎంసీ ఎంపీ, బారాసత్ నియోజకవర్గ ప్రతినిధి కాకోలి ఘోష్ దస్తీదార్ ఢిల్లీలో మీడియాకు ఈ సంచలన వివరాలను వెల్లడించారు. 20 మంది లోక్‌సభ ఎంపీలం ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ మేరకు మా నిర్ణయాన్ని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ ద్వారా తెలియజేసాం అని ఆమె ప్రకటించారు. బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాలను తాము అంగీకరిస్తున్నామని, తమ భవిష్యత్తు రాజకీయ పంథా ఎన్డీయేతోనే సాగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్‌కు 28 మంది ఎంపీల బలం ఉంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడకుండా లోక్‌సభలో అధికారికంగా చీలిక తెచ్చి ప్రత్యేక గ్రూపుగా ఏర్పడాలంటే కనీసం మూడింట రెండొంతుల మంది అంటే.. 19 మంది ఎంపీల మద్దతు అవసరం. ఇప్పుడు కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని అసంతృప్త గ్రూపులో సరిగ్గా 20 మంది ఎంపీలు ఉండటంతో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా వీరంతా ఎన్డీయే వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది. ఈ ఎంపీలంతా కలిసి అభిషేక్ బెనర్జీని తమ పార్లమెంటరీ పార్టీ నేత పదవి నుండి తొలగించి, విడిగా కూర్చోవడానికి అనుమతించాలని స్పీకర్‌ను కోరనున్నారు. ఒకవైపు తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా కూటమి సమావేశానికి హాజరైన సమయంలోనే, ఆమెకు తెలియకుండా ఈ 20 మంది ఎంపీలు ఢిల్లీలోని ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని, కేవలం జూనియర్ నేతలకు, కొద్దిమందికే ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను అవమానిస్తున్నారని తిరుగుబాటు నేతలు ఆరోపిస్తున్నారు.




ఇప్పటికే రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేయగా, ఆ మంటలు ఇప్పుడు లోక్‌సభ ఎంపీల దాకా పాకాయి. ఈ పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత సౌగతా రాయ్ స్పందిస్తూ, కొందరు ఎంపీలు విడిగా సమావేశమైన మాట వాస్తవమేనని, అయితే వారు ఏం చర్చించారనేది వారికే తెలియాలని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు తమను కూడా సంప్రదించారని, కానీ ఈ వయసులో తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కాగా, కాకోలి ఘోష్ దస్తీదార్ గత కొద్దిరోజులుగా పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై, ముఖ్యంగా ఎంపీ కల్యాణ్ బెనర్జీ దురుసుతనంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తూ పార్టీ అంతర్గత పదవులకు రాజీనామా చేశారు.

# బద్వేలు నియోజకవర్గంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు

## - పలువురు టిడిపి నాయకులను కలుస్తున్న సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు : బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారు కావడంతో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకుంటున్నారు బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండడం కోసం ఆయన ఈ పర్యటనలు మొదలుపెట్టారు అందులో భాగంగా పోరుమామిళ్లలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం,పోరుమామిళ్ళ పట్టణంలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ ఆశయాలను బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అనంతరం పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఇంకా పలువురు టిడిపి నాయకులు కలిశారు

# పదో తరగతి ప్రతిభకు పెడల్ పవర్..

**-500 మంది టాపర్లకు సైకిళ్లు..**

**-విద్యార్థుల విజయానికి మహిపాల్ రెడ్డి ప్రోత్సాహం..**

**-జూన్ 20న మైత్రి మైదానంలో ఘన సత్కారం..**



పటాన్‌చేరు, జూన్ 9 (ప్రజా కలం) ప్రతినిధి

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు పటాన్‌చేరు నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 20న పటాన్‌చేరు పట్టణంలోని మైత్రి మైదానంలో జరిగే కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులకు సైకిళ్లు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చేరు క్యాంపు కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రతి ఏడాది పరీక్షలకు ముందు వ్యక్తిత్వ వికాస శిక్షణ, పరీక్షా సామగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా గతంలో నగదు బహుమతులు అందించామని, ఈసారి వినూత్నంగా సైకిళ్ల పంపిణీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 20న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఓ ఆర్ ఆర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని పురుషుడి మృత దేహం లభ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పహాడీ షరీఫ్ పోలీసులు**

మహేశ్వరం, జూన్ 09, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ (మండలం), రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆర్ మహేష్ వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి పోలీస్ కానిస్టేబుల్-8798) నుండి ఒక ఫిర్యాదు అందింది. ఆ ఫిర్యాదు వివరాలు 09న ఉదయం 09:00 గంటలకు ఫిర్యాదుదారుడు, జె. పురుషోత్తం (పీసీ 10876) తో కలిసి ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తు న్నారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 14:00 గంటల సమయంలో, తుక్కుగూడ వద్ద ఉన్న ఓ ఆర్ ఆర్ బ్రిడ్జి కింద ఉన్న మురుగు కాలువలో ఒక గుర్తు తెలియని పురుషుడి మృతదేహం ఉన్నట్లు మున్సిపల్



సిబ్బంది ద్వారా వారికి సమాచారం అందింది. వెంటనే వారు తుక్కుగూడ ఓ ఆర్ ఆర్ బ్రిడ్జి కింద ఉన్న మురుగు కాలువ వద్దకు వెళ్లి చూడగా, సుమారు 35-40 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని పురుషుడి మృతదేహం కనిపించింది. ఆ వ్యక్తి ఇండిగో ఎయిర్‌లైన్స్ లోగో ఉన్న నీలిరంగు టీ-షర్ట్ నలుపు రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉంది. కావున దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యామ్నాయ గోదాం ఏర్పాటు.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 09.

యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో హైమద్‌నగర్ రైస్ మిల్లులో నిల్వ సామర్థ్యం పూర్తిగా నిండిపోవడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టారు. రాయపోల్ మండలం రామారం శివారులోని మహాదేవ్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో తాత్కాలిక గోదాంను ఏర్పాటు చేసి ధాన్యం నిల్వ, దిగుమతులకు చర్యలు తీసుకున్నారు. దీంతో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే అవకాశం కలిగిందని అధికారులు తెలిపారు. రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మాచిన్‌పల్లి సర్పంచ్ నాగరాజు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.

**- ఇండస్ట్రియల్ హబ్‌గా వెలుగొందుతున్న జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి.**

**-రైతులను క్రాప్ డైవర్షన్, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలి.**


**ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి. - జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**

**- గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ విద్య వైపు ప్రోత్సహించాలి**

**- ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య మౌలిక వసతులు కల్పించాలి. - వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.**

సంగారెడ్డి, ప్రతినిధి
జూన్ 09: (ప్రజా కలం):

జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర కార్మిక, ఎంప్లాయిమెంట్ శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. తాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రవాణా, ఆర్ అండ్ బి, పిసిబి, పి ఆర్, విద్యుత్, డి ఆర్ డి ఏ, సంక్షేమ శాఖలు, ఆర్టీసీ, షుగర్ కేన్, పరిశ్రమలు, తదితర రంగాల పురోగతిపై మంగళవారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి జిల్లా మరింత పురోగతి సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహిస్తూ, లాభదాయక పంట అయిన ఆయిల్ పామ్ సాగుపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని, రైతులకు యూరియా, డీఏపీ తదితర ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సరైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని అన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, గూడు లేని పేదలకు సొంత ఇల్లు కల్పించడవే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో గతంలో నిర్మించి కేటాయించని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాల మేరకు నీటి నిల్వలను నిర్వహించాలని చెప్పారు. జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన మౌలిక వసతులపై నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జాతీయ రహదారి--65 పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ కార్మికుల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి అందేలా చూడాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన అదనపు బస్సుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. హాస్పిటళ్లు, హోటళ్లు తదితర సంస్థల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించి కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సేవలు ప్రత్యక్షంగా చేరడం ముఖ్యమని అన్నారు. తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అవసరమైన బోర్‌వెల్స్ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని డయాగ్నస్టిక్ పరికరాలు, డ్రగ్స్, అవసరమైన ఇక్యుమెంట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, డయాలసిస్ సేవలకు అవసరమైన చోట అదనపు పడకల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నర్సింగ్ కళాశాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. నర్సింగ్ వృత్తికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉన్నందున గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ కోర్సులు అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ప్రతి 35 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన డ్రైవర్ల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీలు , ఎమ్మెల్సీ, శాసనసభ్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ సురేష్ శేఖర్ రైతు సమస్యలను పార్టీలకతీతంగా పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతులకు న్యాయం చేయాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు ప్రజలు మోసపోకుండా ఏ సర్వే నంబర్లు ఏ భూమి ఉందో తెలిసేలా వెబ్సైట్లో పెట్టాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్, మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్

## సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ తొలి మ్యాచ్ లో విజయం సాధించిన మల్కాజిగిరి మీడియా థండర్స్

కంటోన్మెంట్:జూన్ 9:ప్రజాకలం ప్రతినిధి

పోలీసు, మీడియా విభాగాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని సీపీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో యునైటెడ్ ఇన్ స్పిరిట్ స్ట్రాంగర్ టుగెదర్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన సైబరాబాద్ ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ 2026 ను ఆయన ప్రారంభించారు. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అదనపు డీసీపీ షమీర్ ఆధ్వర్యంలో జూన్ 9 నుంచి 11 వరకు మూడు రోజుల పాటు ఈ టోర్నమెంట్ కొనసాగనుంది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులకు ఇలాంటి క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ఇరు విభాగాల మధ్య పరస్పర అవగాహన, సమన్వయం, స్నేహాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జూన్ 11వ తేదీ సాయంత్రం జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

?మొదటి రోజు జరిగిన మ్యాచ్‌లలో జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి మ్యాచ్‌లో క్రైమ్ పార్ట్‌నర్స్ జట్టుపై మల్కాజిగిరి మీడియా థండర్స్ జట్టు ఘన విజయం సాధించింది. మల్కాజిగిరి మీడియా థండర్స్ కెప్టెన్ వంశీ పక్కా వ్యూహంతో జట్టును గెలిపించగా, అద్భుత ప్రదర్శన కనబరిచిన జెస్తాది రాజుకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. అలాగే జరిగిన మరో మ్యాచ్‌లో శేరిలింగంపల్లి జట్టు కెప్టెన్ ఖాదిర్ సేనపై ఎస్‌సీఎస్‌సీ డిఫెండర్స్ జట్టు విజయం సాధించింది. ఎస్‌సీఎస్‌సీ డిఫెండర్స్ కెప్టెన్ ప్రణవ్ ఆధ్వర్యంలో జట్టు విజయం సాధించగా, శివ కుమార్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 09.

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షురాలు లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లింగరాజుపల్లి గ్రామానికి చెందిన పోతుల నాగరాజుకు రూ.45,000, పోతుల లక్ష్మికి రూ.19,500, ముత్యంపేట గ్రామానికి చెందిన బండి అంజయ్యకు రూ.9,500, హైమత్‌నగర్‌కు చెందిన షేక్ మోయిన్‌కు రూ.7,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుణాకర్, మండల ఉపాధ్యక్షులు స్వామి, సీనియర్ నాయకులు కనకరాజు, మాజీ బూత్ అధ్యక్షులు గణేష్ స్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డిలో యూరియా కష్టాలు

కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. యాప్ విధానం ద్వారా యూరియాను బుక్ చేసుకోవడం కష్టమవుతుందంటూ సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూరియాను యాప్ విధానం ద్వారా అందించడం రద్దుచేసి మ్యానువల్ పద్ధతిలో అందించాలని రైతుల డిమాండ్. సదాశివ నగర్ మండలం పద్మా జీవాడి ఎక్స్ రోడ్ సొసైటీ ముందు ఆందోళనకు దిగారు. యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుందని, కాంగ్రెస్ నాయకులకు కనుసన్నల్లోనే యూరియా అందజేస్తున్నారని సొసైటీ ముందు నిరసన తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ఏ ఒక్క సొసైటీలో యూరియా దొరకడంలేదు. బాన్సువాడ నియోజకవర్గంలోని నరసుర్లాబాద్, బీర్కూర్ మండలంలోని రైతులకు దొరకడంలేదు. మహారాష్ట్రలోని దెగ్లూరు నుండి యూరియాను రైతులు బ్లాక్ మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

# కోరుట్లలో కనిపించకుండా పోయిన యువకుడి కేసులో విషాదాంతం

కోరుట్ల : కోరుట్లలో కనిపించకుండా పోయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు గుర్తించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామం నుండి అంకం రాహుల్ అనే యువకుడు వచ్చి సైదాబాద్ మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3తీట ఇయర్ చదువుతున్నాడు. గత నెల 27వ తేదీన టూర్కు వెళ్తున్నానని చెప్పి కాచిగూడలో ఎంఎంటీఎస్ రైలు ఎక్కి, సికింద్రాబాద్ నుండి శబరి ఎక్స్ప్రెస్లో పరిధిలోని సింగరాయకొండ చేరుకుని అక్కడ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



## మైనంపల్లి కృషితోనే 960 కోట్ల సికింద్రాబాద్ -మల్కాజిగిరి ఎలివేటెడ్ కారిడార్ నిధులు

హైదరాబాద్, జూన్ 9 (ప్రజా కలం ప్రతినిధి)

సుమారు రూ.960 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సికింద్రాబాద్--మల్కాజిగిరి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు అనుమతులు లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తం నగర్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్ పంచపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాధనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే మల్కాజిగిరి--సికింద్రాబాద్ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా కంటోన్మెంట్ ప్రాంతంలోని రైల్వే క్రాసింగ్‌లు,కీలక జంక్షన్ల వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు ఉత్తర,ఈశాన్య హైదరాబాద్ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది ఉద్యోగులు,విద్యార్థులు, సాధారణ ప్రజలు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,గుండా నిరంజన్ జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ ఎస్ ఆర్ ప్రసాద్ రాందాస్ సంతోష్ ముదిరాజ్,రామచందర్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్,సత్యమూర్తి,పిట్టల నాగరాజు,జీడి సంపత్ గౌడ్ వినోద్ యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్,లక్ష్మి, కన్నె మల్ల నాగరాజు,సురేష్ సింగ్, వెంకన్న,సిరిగిరీ రాజు,పుష్పలత,ఫరీద్,సయ్యద్ మబ్బు,బ్రహ్మయ్య, రామక్రిష్ణ,పరమేశ్,పార్థ సారథి,అశోక్ రెడ్డి,పాండు రంగ చారి,నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వాసన్స్ నూతన అకాడమీని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ 10వ వార్షికోత్సవ వేడుకలు

### అకాడమీ చైర్మన్ కే వాణి మేనేజింగ్ డైరెక్టర్ కె సంపత్ కుమార్

మహేశ్వరం, జూన్ 09, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం నాదర్గుల్ గ్రీన్ హోమ్స్ కాలనీ సమీపంలోని శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్స్‌లో అకాడమీ 10వ వార్షికోత్సవ




వేడుకలు నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం 06 జూన్ 2026న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై నూతన అకాడమీని ప్రారంభించి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. పది సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్న శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఇప్పటికే పలు ప్రాంతాల్లో తన సేవలను విస్తరించింది. తాజాగా నాదర్గుల్ లో నూతన శాఖను ప్రారంభించడం విశేషం అకాడమీలో కరాటే, డ్యాన్స్, మ్యూజిక్, ట్యూషన్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించబడుతున్నాయి. అకాడమీ చైర్మన్ కే .వాణి మేనేజింగ్ డైరెక్టర్ కె. సంపత్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు కరాటే రంగానికి చెందిన వీ. నరేంద్ర, ఈ. శ్రీనివాస్, సాయి కుమార్, అశోక్ చక్రవర్తి తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నాదర్గుల్ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు యల్చల మమత సుదర్శన్ రెడ్డి, ఇంద్రసేన, కోటగిరి జంగయ్య, కుమార్ గౌడ్, నరేష్ చారి, లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొని అకాడమీ అభివృద్ధికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహేశ్వరం మరో కోకపేట కావడం ఖాయం

## ప్రపంచ దేశాల చూపు మహేశ్వరం వైపు

- ఫ్యూచర్ సిటీలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి
- పార్టీలకు అతీతంగా మన ప్రాంత అభివృద్ధి కోసం అందరూ ముందుకు రావాలి
- రాష్ట్రంలో ఎక్కడ జరగని అభివృద్ధి ఫీచర్ సిటీలోనే
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్



కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విభాగాల కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు అందరూ వచ్చే విధంగా అందరినీ తరలించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యక్రమానికి కనివిని ఎరుగని విదంగా విజయవంతం చేద్దామని ఆయన మహేందర్ ముదిరాజ్ కోరారు.


మహేశ్వరం, జూన్ 09,(ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీలో జరిగే అభివృద్ధి కోసం ప్రపంచ దేశాలు మహేశ్వరం వైపు అడుగులు వేస్తున్నాయని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్ అన్నారు. సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈనెల 10న ఫ్యూచర్ సిటీలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను భారీ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా మన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఒక్కరు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ జరగని అభివృద్ధి ఫ్యూచర్ సిటీలో జరుగుతుందని భవిష్యత్తులో మరో కోకాపేటగా మహేశ్వరం మారడం ఖాయమన్నారు. అభివృద్ధికి పేరుగా మహేశ్వరం ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరుగుతుందని ఎంతమంది నేతలు వచ్చినా మహేశ్వరం అభివృద్ధి కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి కోసం అందరం యువత మేధావులు అన్ని పార్టీల నాయకులు కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచ దేశాలు సైతం ఇక్కడ వ్యాపారం చేయడానికి ముందుకు వస్తున్నాయని పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని భవిష్యత్తు తరాలకు బంగారు బాటగా నిలుస్తుందని మహేందర్ అన్నారు. ఈనెల 10న జరగనున్న భారీ బహిరంగ సభ ను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గండిగూడెం చెరువుకు కొత్త ఊపిరి...కొత్త అందాలు..

అమీన్పూర్, జూన్ 9 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం చెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం చెరువులో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. గండిగూడెం చెరువు అలుగు ఎత్తు పెరగడంతో సమీప ఖాజిపల్లి ప్రాంత ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాకాలంలో చెరువులో నీటి మట్టం పెరిగి ఇళ్లలోకి నీరు చేరుతున్న సమస్యను స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అలుగును పూర్వస్థితికి తీసుకురావడంతో పాటు చెరువులోకి కాలుష్య జలాలు చేరకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్యకారక జలాలను చెరువుకు దూరంగా మళ్లించేలా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కాలుష్య నియంత్రణ విషయంలో నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గండిగూడెం చెరువును అందంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవానందం, సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రాజు, గణేష్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..



## ఇస్నాపూర్ అభివృద్ధికి అడుగులు..

-ఇస్నాపూర్‌కు ప్రత్యేక నిధులు.. - కాలనీల సమస్యలు తీర్చాలి..

- రూ.15 కోట్ల పనులకు వేగం -నీలం మధు..మంత్రికి వినతి పత్రం..

పటాన్ చెరు, జూన్ 9 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీని ప్రత్యేకంగా పరిగణించి అదనపు నిధులు కేటాయించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు



ముదిరాజ్, డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని ఇస్నాపూర్ చౌరస్తాలో కలిసి ఘన స్వాగతం పలికి మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, చిట్కుల్ పరిధిలోని 329 కాలనీ, ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీలలో గతంలో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలకు ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పూర్తిగా అందలేదన్నారు. అంతర్గత రహదారులు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ స్తంభాలు, తాగునీటి సౌకర్యం, ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే జాతీయ రహదారి నుంచి లక్డారం, బ్యాతోల్, రుద్రారం, ఏర్ధనూర్ వరకు రహదారి అభివృద్ధి చేపట్టి, ఇరు వైపులా వెలుగుదీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ.15 కోట్ల పనులు ప్రారంభమైన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్, నారాయణదాసు, మన్నే రాఘవేందర్, వెంకటేష్ నాయక్, అల్లంగారి నర్సింహారెడ్డి, సంగన్నగారి గోపాల్, మంజలి దస్తగిరి, మణికంఠ, వల్లపు వెంకటేష్, మురళి, మహేష్, అనిల్, ప్రవీణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## గీతంలో తల్లి పేరిట మొక్క

### మొక్కలు నాటిన గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు

పటాన్ చేరు జూన్ 9 (ప్రజా కలం) ప్రతినిధి

దేశవ్యాప్త 'తల్లి పేరిట ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) చొరవలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ప్రచారం, పర్యావరణ సుస్థిరత, జీవావరణ స్పృహను ప్రోత్సహిస్తూ, తమ తల్లుల గౌరవార్థం ఒక మొక్కను నాటమని పౌరులను ప్రోత్సహిస్తోంది విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు- (గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్) వివిధ గీతం స్కూళ్ల అధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టించడం పట్ల గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ పునరుద్ఘాటించింది. వాతావరణ మార్పులను




ఎదుర్కోవడంలో, జీవవైవిధ్యాన్ని పెంపొందించడంలో, సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించడంలో మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను ఇందులో పాల్గొన్న ఉన్నతాధికారులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం ప్రకృతి పట్ల శ్రద్ధ, పోషణ, బాధ్యత వంటి విలువలను ప్రతిబింబిస్తూ, తల్లులకు ఒక ప్రతీకాత్మక నివాళిగా కూడా నిలిచింది. మొక్కల పెంపకం కార్యక్రమం, సుస్థిరత, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడానికి గీతం హైదరాబాదు చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణ, దేశ నిర్మాణానికి అర్థవంతంగా తోడ్పడేలా గీతం సిబ్బందిని ప్రేరేపిస్తోంది.



## నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 09.

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షురాలు లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లింగరాజుపల్లి గ్రామానికి చెందిన పోతుల నాగరాజుకు రూ.45,000, పోతుల లక్ష్మికి రూ.19,500, ముత్యంపేట గ్రామానికి చెందిన బండి అంజయ్యకు రూ.9,500, హైమత్‌నగర్‌కు చెందిన షేక్ మోయిన్‌కు రూ.7,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుణాకర్, మండల ఉపాధ్యక్షులు స్వామి, సీనియర్ నాయకులు కనకరాజు, మాజీ బూత్ అధ్యక్షులు గణేష్ స్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## వెంకటాపూర్లో ఘనంగా బోనాల పండుగ....

కామరెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 9 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ దేవతలకు బోనాలు తీసినట్లు గ్రామ సర్పంచ్ అయ్యల సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ దేవతలైన నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ, గంగమ్మ, పాపమ్మలకు బోనాలు తీసి మొక్కులు చెల్లించు కున్నట్లు తెలిపారు. అందంగా అలంకరించిన బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని శివసత్తుల నృత్యాల మధ్య డప్పు చప్పులతో అమ్మవార్ల ఆలయాల వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం అమ్మవార్ల ఆలయాల చుట్టూ బోనాలు ఎత్తుకొని ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించారు. ప్రస్తుత వర్షాకాలంలో సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండి గ్రామ ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను కోరుకున్నట్లు సర్పంచ్ సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పంతుల మహేందర్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎండిఎం నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 9 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నియామకానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రాజులు తెలిపారు. ఈ పాఠశాలలో గతంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులుగా పనిచేసిన వ్యక్తి మరణించినందున అతడి స్థానంలో నూతన ఏజెన్సీ నియామకం కొరకై దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నామన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 18 వ తేదీన సాయంత్రం ఐదు గంటల వరకు తమ దరఖాస్తులను మండల విద్యా వనరుల కేంద్రంలో (ఎంఈఓ కార్యాలయం) అందజేయాలని ఆయన సూచించారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతంగా పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.

వేములవాడ రూరల్, జూన్ 09 (ప్రజా కలం ప్రతినిధి) : ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ



చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న నిర్వాహకులు, రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్ళ పురోగతిని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత ధాన్యం మిల్లులకు, గోదాములకు తరలించారు అనే వివరాలపై ఆరా తీశారు. కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, వర్షాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న టార్పాలిన్ల వివరాలను ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు.


## ఉప సర్పంచ్లకు చెక్ పవర్ తీసివేయడం పట్ల ఆగ్రహం

**కందుకూరు మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి నరేష్**

**ఉప సర్పంచ్లు ఉద్యమానికి ఏకగ్రీవ తీర్మానం చేసిన ఉప సర్పంచులు**

కందుకూరు, జూన్ 09, (ప్రజా కలం)

ఉప సర్పంచ్లకు చెక్ పవర్ తీసివేయడం పట్ల కందుకూరు మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరు మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి నరేష్ మాట్లాడుతూ ఉప సర్పంచ్ల చెక్ పవర్ తీసివేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై ఉద్యమానికి ఉపసర్పంచ్ సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై కందుకూరు మండల ఉపసర్పంచ్ ఫోరం సమావేశం కావడం జరిగింది. దీనిపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండించి రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమానికి తాము కూడా సహకరిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఉప సర్పంచ్లకు అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోమని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మట్ట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇమ్మడి జంగయ్య తేజా నాయక్, జనరల్ సెక్రెటరీ టి కృష్ణ డి శివకుమార్, జాయింట్ సెక్రెటరీ డి నవీన్ లావణ్య ప్రవీణ్, ముచ్చర్ల రవీందర్ యాచారం అంజయ్య, ఈ సంజీవ టి నరసింహ ఈ మల్లేష్, కందుకూరు మండలం ఉప సర్పంచ్ల ఫోరం నాయకులు పాల్గొన్నారు.





## విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి: అడిషనల్ ఎస్పీ రమేష్

నల్లగొండ, జూన్ 9 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్యసాధన దిశగా నిరంతరం కృషి చేయాలని నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రతిభకు పురస్కారం' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.

ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ప్రతి విద్యార్థి సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, కష్టపడి చదవడం ద్వారా మాత్రమే విజయాలు సాధ్యమవుతాయని ఆయన తెలిపారు. అనంతరం జిల్లాలోని 33 మండలాల్లో మండల టాపర్గా నిలిచిన విద్యార్థులకు మోమెంటో, శాలువా, ప్రశంసాపత్రం అందజేశారు. ప్రతి విద్యార్థికి రూ. 1,000 నగదు బహుమతి కూడా ప్రదానం చేశారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ ట్రెజరర్ నూనె సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత లక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ ప్రెసిడెంట్ కోట సరిత, నేషనల్ డైరెక్టర్ కోట్ల సాయికిరణ్, రీజియన్ సెక్రటరీ గూడూరు అంజిరెడ్డి, జాయింట్ సెక్రటరీ నారాయణ కవితతో పాటు రవీంద్ర చారి, మాధవి, బాలు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, సరస్వతి, భీష్మాచార్య, విజయ్, భాస్కరరావు, గోపాల్ రావు, వెంకటేశ్వరరావు, సమీర్ బాబా, సురేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్కేర్ ప్రొఫెషనల్స్ నైపుణ్యాల పెంపుకు మెడికవర్

### -డాక్టిన్ అకాడమీ ఒప్పందం




హైదరాబాద్, జూన్ 9 (ప్రజా కలం ప్రతినిధి)

ఆరోగ్య సంరక్షణ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి దృష్టి సారిస్తూ మెడికవర్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు డాక్టిన్ అకాడమీ మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆరోగ్య విద్య, క్లినికల్ నైపుణ్యాల అభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వైద్య సేవల అందింపును బలోపేతం చేయడం ఈ భాగస్వామ్య ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా ప్రాక్టీసింగ్ నర్సులు, అనుబంధ ఆరోగ్య నిపుణులు టెక్నీషియన్లు మరియు వైద్య సిబ్బందికి ప్రత్యేక అకడమిక్ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, సర్టిఫికేషన్ కోర్సులు, అబ్జర్వర్షిప్లు, వర్క్షాప్లు మరియు నిరంతర వృత్తిపరమైన విద్యా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య రంగంలో వేగంగా జరుగుతున్న సాంకేతిక మార్పులు, ఆధునిక చికిత్సా విధానాలు, కొత్త వైద్య సవాళ్ల నేపథ్యంలో నిపుణులు తమ జ్ఞానం, నైపుణ్యాలను నిరంతరం నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అత్యున్నత ప్రమాణాలతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ భాగస్వామ్యం ద్వారా ముఖ్యంగా లైసెన్స్ పొందిన నర్సులు, అనుబంధ ఆరోగ్య నిపుణుల వృత్తిపరమైన ఎదుగుదల, క్లినికల్ సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. దీని ద్వారా వారు ఉన్నత స్థాయి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ ఆరోగ్య రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందగలరని పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ మెడిసిన్, క్రిటికల్ కేర్, నర్సింగ్ ఎక్సలెన్స్, పేషెంట్ సేఫ్టీ, హెల్త్కేర్ క్వాలిటీ, నాయకత్వ నైపుణ్యాలు, హెల్త్కేర్ టెక్నాలజీతో పాటు ప్రత్యేక వైద్య సేవలకు సంబంధించిన అధునాతన శిక్షణా కార్యక్రమాలు ఈ ఒప్పందం కింద అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలు ఆరోగ్య సంరక్షణ సిబ్బందిలో జీవితాంత విద్య సంస్కృతిని పెంపొందించనున్నాయి.

ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ రీజినల్ మెడికల్ హెడ్ డా. శ్రీవాస్తవ, మెడికల్ సూపరింటెండెంట్ డా. కిషోర్, డాక్టిన్ అకాడమీ ప్రతినిధి శ్రీ హర్ష్, రీజినల్ హెడ్ -- ఎమర్జెన్సీ మెడిసిన్ డా. నయన్, సెంటర్ హెడ్ డా. స్వరూప్ పాల్గొన్నారు.

ఈ భాగస్వామ్యం ఆరోగ్య రంగంలో నైపుణ్యవంతులైన సిబ్బందిని తీర్చిదిద్దడంలో, నాణ్యమైన వైద్య సేవల అందింపులో మరియు భారతీయ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

### సిరిసిల్ల సర్కిల్ యూనియన్ 1104

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షుడిగా నీలం తిరుపతి**

**-ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని నాయకుల ఆకాంక్ష.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 09 ( ప్రజా కలం ప్రతినిధి): సిరిసిల్ల సర్కిల్ యూనియన్ 1104 నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం ఘనంగా నిర్వహించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వానికి రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు అభినందనలు తెలియజేశారు. నూతన అధ్యక్షులుగా నీలం తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్గా సీహెచ్. సుధాకర్ రెడ్డి, రీజినల్ సెక్రటరీగా కె.దేవయ్య,అడిషనల్ సెక్రటరీగా ఎన్.స్వామి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు వేమూనూరి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ జి.సాయిబాబా ఆధ్వర్యంలో ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించారు. కార్యక్రమానికి డిస్కమ్ అధ్యక్షులు బి. రఘునందన్, డిస్కమ్ సెక్రటరీ ఎస్వీ. రమణారావు,అడిషనల్ సెక్రటరీ ఎండి. ఆరిఫుద్దీన్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వేములవాడ మండల సర్కిల్ కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. వేములవాడ డైరెక్టర్-1గా బూస నాగిరెడ్డి, వేములవాడ టౌన్-2 డైరెక్టర్గా ఆవునూరు చిన్న నరసయ్య, రూరల్ ప్రతినిధిగా శ్రీపతి లక్ష్మణ్, చందుర్తి నుంచి ఎర్రగుక్కల కనకయ్య, బోయిన్పల్లి నుంచి పుత్తూరు కనకయ్య, కోనరావుపేట నుంచి గద్దగారి రమేష్, తంగళ్లపల్లి నుంచి శ్రీరాముల శ్రీనివాస్, సిరిసిల్ల నుంచి కొంపల్లి ముత్తయ్య, ఎల్లారెడ్డిపేట నుంచి వీరవేణి వెంకటయ్య, ముస్తాబాద్ నుంచి గంత సత్తయ్య, సిరిసిల్ల స్టోర్ ప్రతినిధిగా బింద్రం భూమిరెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సిద్దిపేట రీజినల్ సెక్రటరీ వీరభద్రం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు టి. మహేందర్ రావు,రీజినల్ సెక్రటరీ రంగు వెంకటనారాయణ, జగిత్యాల రీజినల్ సెక్రటరీ ఎం.డి. అజీజ్





అహ్మద్తో పాటు రాష్ట్ర, డిస్కమ్, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ యూనియన్ నూతన అధ్యక్షులు ఎన్ తిరుపతి మాట్లాడుతూ సిరిసిల్ల సర్కిల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలులో యూనియన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఉద్యోగులు, నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాల లో రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం - ప్రిన్సిపాల్ డా.కే.శ్రీలత

భూదాన్ పోచంపల్లి జూన్ 9 ( ప్రజా కలం )



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాల (భువనగిరి @ దేశముఖి) యందు 2026-27 విద్యా సంవత్సరానికి గాను రెండో విడత (సెకండ్ ఫేస్) అడ్మిషన్ల ప్రారంభం అని కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత ప్రకటనలో తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశముక్ గ్రామం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో 2025-26 ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థిలు ఈ నెల 11 వ తేదీన నేరుగా అడ్మిషన్ ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చని అన్నారు.

అభ్యర్థులు వచ్చే రోజు ఉదయం 6 గంటల వరకు కళాశాలను చేరుకోవాలి .

**ఎంపిక ప్రక్రియ**

అడ్మిషన్ల ఎంపికలో భాగంగా అభ్యర్థులకు క్రింది పరీక్షలు నిర్వహించబడతాయి,

ఫిజికల్ టెస్ట్
మెడికల్ టెస్ట్
వ్రాత పరీక్ష
ఇంటర్వ్యూలు

అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

అభ్యర్థి కనీస ఎత్తు 152 సెంటీమీటర్ల కంటే ఎక్కువ ఉండాలి.ఎలాంటి కంటి దోషములు ఉండరాదు.

ఎలాంటి ఆనారోగ్య సమస్యలు ఉండరాదు.

అభ్యర్థులకు ముఖ్య గమనిక:

అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారు. కాబట్టి అభ్యర్థులు అందుకు అనుకూలంగా ఉండేలా ట్రాక్ ప్యాంటు, టీ-షర్ట్, షూస్ ధరించి రావాలి. అలాగే తమతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపల్ సూచించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవు.

**-మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి 2 - 5 రోజుల వరకు జైలు శిక్ష.**

**-ఈ సంవత్సరం ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 38 మందికి జైలు, రూ.2 వేల జరిమానా విధింపు.**

**-ఒక్కక్షణం అజాగ్రత్త జీవితకాలం విషాదంగా మారవచ్చు.**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 09 ( ప్రజా కలం ) : ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం కోసం జిల్లా పోలీసు శాఖ వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తోందని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్పీ సూచించారు. వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా నిండు ప్రాణాలను బలిగొంటుందని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్డుపైకి వచ్చే వారిపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడే వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని స్పష్టం చేశారు.

ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిలో 38 మందికి 2 నుండి 5 రోజుల వరకు జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో వాహనాన్ని నియంత్రించే సామర్థ్యం తగ్గుతుందని అన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, అవసరమైతే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని జిల్లా ఎస్పీ సూచించారు.



# చిన్నపాటి వర్షానికి చెరువులా తలపిస్తున్న అక్షిత వెంచర్

- మహేశ్వరం గ్రామపంచాయతీ నోటీసులు ఇచ్చిన పట్టించుకోని మహేశ్వరం అక్షిత వెంచర్ యజమాన్యం
- అక్షిత వెంచర్ కారణంగా నీట మునిగిన సమీప నివాసాలు
- అక్షిత వెంచర్ కారణంగా నీట మునిగిన కాలనీ నీ పరిశీలించిన సర్పంచ్ నవీన్
- తక్షణమే అక్షిత వెంచర్ పై చర్యలు తీసుకోవాలి -స్థానిక ప్రజల డిమాండ్










మహేశ్వరం, జూన్ 09,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు రోడ్డుకు కొత్తగా ఏర్పాటు చేసిన అక్షిత వెంచర్ కారణంగా కాలనీలో ఉండే వివాసాలలోకి వర్షం నీరు ఇండ్లలోకి వెళ్లి ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.పొట్టి కుంట లోకి వర్షపు నీరు వెళ్లకుండా అడ్డుగా వెంచర్ చేయడంతో వర్షాలు పడినప్పుడు నీరు ఎటు వెళ్లాలో తెలియక ప్రధాన రహదారిపై పక్కనే ఉన్న నివాసాలకు వర్షపు నీరు వెళ్తుంది. దీని కారణంగా ప్రతిసారి వర్షం పడినప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు పత్రికలో కథనాలు వచ్చిన మహేశ్వరం గ్రామపంచాయతీ నోటీసులు ఇచ్చిన అక్షిత వెంచర్ యజమాన్యం పట్టించుకోలేదు మళ్లీ రాత్రి కురిసిన వర్షానికి



కాలనీ ప్రజల ఇళ్లలోకి వరద నీరు వెళ్లడంతో స్థానిక సర్పంచ్ నవీన్ ఉప సర్పంచ్ బృందం వెళ్లి పరిశీలించారు. తక్షణమే వారికి నోటీసులు ఇచ్చి మరొకసారి చర్యలు తీసుకునే విధంగా చూస్తామని సర్పంచ్ తెలిపారు. వరద నీరు వెళ్లే విధంగా కల్వర్టు ఒక దగ్గర ఉంటే వెంచర్ యజమాన్యం మరొకచోట కాలువ చేశారు. ఇది ఇలా ఎందుకు చేశానని ప్రశ్నిస్తే హెచ్ఎండిఏ మాకు ఇలానే అనుమతులు ఇచ్చిందని సమాధానం చెబుతున్నారు. అసలు హెచ్ఎండిఏ పర్మిషన్ ఇచ్చేటప్పుడు చూసిందా లేక కళ్ళు మూసుకొని పర్మిషన్ ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ముడుపుల కోసం ఇష్టానుసారంగా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పర్మిషన్ ఇచ్చారని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. తక్షణమే అక్షిత వెంచర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మరోసారి వర్షం పడితే మా పరిస్థితి భయాందోళనగా ఉంటుందని కాలనీ ప్రజల బిక్కుబిక్కుమంటూ వెలదీస్తున్నారు. అధికారులు నాయకులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వెంచర్ అనుమతులు ఇచ్చేటప్పుడు అన్ని పరిశీలించి ఇవ్వాలి కదా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఇవన్నీ చూడకుండానే పర్మిషన్ ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్షిత వెంచర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

## -టీఆర్ఎస్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ముట్టడి

హైదరాబాద్:జూన్ 9: ప్రజాకలం ప్రతినిధి

కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం లక్డీకాపూల్‌లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టరేట్ గేట్ ముందు గంటకు పైగా బైఠాయించిన నిరసనకారులు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఏకపక్షంగా 100 నుంచి 150 శాతం వరకు ఫీజులు పెంచి తల్లిదండ్రులపై పెను భారం మోపుతున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని టీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని, ప్రభుత్వ అండతోనే ఈ పాఠశాలలు దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఫీ రీయింబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడిచేలా తెచ్చిన జీవో నంబర్ ఏడు ను తక్షణమే రద్దు చేయాలని, నిలిచిపోయిన రూ. 11 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




**లక్డీకాపూల్‌లో తీవ్ర ఉద్రిక్తత, ట్రాఫిక్ జామ్**

వందలాది మంది కార్యకర్తలు ఒక్కసారిగా డైరెక్టరేట్‌ను ముట్టడించడంతో లక్డీకాపూల్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కొందరు నాయకులు కార్యాలయ గేట్లు ఎక్కి లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు మహిళా నాయకులకు గాయాలయ్యాయి. ఈ నిరసన కారణంగా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళన కారులను బలవంతంగా అరెస్ట్ చేసి నాంపల్లి,నారాయణ గూడ, సైఫాబాద్, బండ్లగూడ, గోషామహల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

# ఛలో ఫ్యూచర్ సిటీ

- కాలుష్యం లేని మహానగరమే గ్రీన్ ఫార్మా
- రేపటి సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు
- ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి సంస్థల పెట్టుబడులు
- రండి.. తరలిరండి... కదలిరండి.. మన భవిష్యత్ తరాల కోసం
- రంగారెడ్డి జిల్లా ఇన్ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మహేశ్వరం, జూన్ 09,(ప్రజా కలం)

కాలుష్యం లేని మహానగరంగా తీర్చిదిద్దటమే భారత్ ఫ్యూచర్ సిటీ లక్ష్యమని ఐటీ శాఖామాత్యులు, రంగారెడ్డి జిల్లా ఇన్ఛార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రేపు జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు.ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ, స్కిల్



యూనివర్శిటీ భవనాల ప్రారంభోత్సవాలు, అనంతరం జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను విజయవంతం చేయాలని అధికార యంత్రాంగం, కాంగ్రెస్ శ్రేణులకు శ్రీధర్ బాబు, దిశానిర్దేశం చేశారు.రండి.. తరలిరండి.. కదలిరండి కిచ్చెన్న భవిష్యత్ తరాల కోసం నిర్మించే భవిష్యత్ నగరం.. అద్భుత మహానగరంగా మార్చాలంటే ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు లక్ష్మారెడ్డి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫ్యూచర్ సిటీలోనే ఉండి.. రేపు సీఎం రాక ఏర్పాట్లను పరిశీలించిన కె ఎల్ ఆర్ సభను జయప్రదం చేసేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, గ్యాస్, బస్సు ప్రయాణం, రైతు రుణాల మాఫీ, సబ్సిడీ అందుకున్న లబ్ధిదారులందరూ తరలిరావాలని కిచ్చెన్న కోరారు.పాలన భవనం పూర్తి చేసి ఫ్యూచర్ సిటీలో తొలి అడుగు పడిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని కె ఎల్ ఆర్ గుర్తు చేశారు.

# పాలమాకులలో రూ.1.56 కోట్ల పొదుపు సంఘాల నిధుల కుంభకోణం

## హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారిపై బాధిత మహిళలు

శంషాబాద్, జూన్ 09, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మహిళా పొదుపు సంఘాల నిధుల దుర్వినియోగం సంచలనం సృష్టించింది. మహిళలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు తీసుకుని, సంతకాలు వేలిముద్రలను దుర్వినియోగం చేస్తూ సుమారు రూ.1.56 కోట్ల మేర నిధులు అక్రమంగా మళ్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి తమ కష్టార్జిత పొదుపు సొమ్ము మాయమైందని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళలు హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి ( ఎన్ హెచ్ -44)పై ఆందోళనకు దిగారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సంఘటనపై స్పందించిన అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు. “రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకున్న సొమ్మును కాజేయడం అమానుషం. బాధ్యులను శిక్షించి, మా నిధులను తిరిగి ఇవ్వాలి” అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.





# తాను తవ్వుకున్న గుంతలో పడ్డ రామకృష్ణ

- పదవి పోవడంతో బయట పడ్డ నిజస్వరూపం
- పదవిని అడ్డం పెట్టుకొని డబ్బులు దండుకున్నారు
- గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లోను ఇదే తంతు

కంటోన్మెంట్: జూన్ 9: ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ ఒక ప్రకటనలో స్పందించారు. ఈటల రాజేందర్ ఫ్లెక్సీల వ్యవహారానికి సంబంధించి స్థానిక నేత రామకృష్ణను పోలీసులు గుర్తించడాన్ని ఆమె ప్రస్తావిస్తూ, పార్టీ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు.నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ, కేవలం నామినేటెడ్ పదవి కోల్పోయిన కక్షతో, తీవ్ర మనస్తాపానికి గురైన రామకృష్ణ.. కేంద్ర మంత్రుల మధ్య విభేదాలు సృష్టించి పార్టీలో అలజడి రేపేందుకే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం సదరు నేతపై కఠిన చర్యలు తీసుకుంటూ, ఆయన ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసిందని గుర్తుచేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే



వారికే అసలైన గుర్తింపు, పదవులు లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు.కేవలం పదవులు, డబ్బు కోసమే ఆరాటపడుతూ పార్టీకి ద్రోహం చేసిన రామకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తాము పోరాటం చేస్తామని నర్మదా మల్లికార్జున్ హెచ్చరించారు. పార్టీలో క్రమశిక్షణను ఉల్లంఘించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లికార్జున్, శ్రీకాంత్, బి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com